

శనివారం 19 సెప్టెంబర్ 2026 పేజీలు : 8


## హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసుల ఆధారంగా చేపట్టిన హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### ప్రశాంత వాతావరణంలో ఉత్సవం జరిగేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)**గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ అఖిల్ మహా జన్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన నిమజ్జన ఘాట్లు, భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్ర ణ, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, భద్రత తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. భోరాజ్ పెన్‌గంగా నది, గ్రామీణ ప్రాంతంలోని చందా వాగు వద్ద నిమజ్జన ఘాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమ జ్జనోత్సవం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన ఘాట్ల వద్ద భారీ క్రేన్లు, విద్యుత్ దీపాలు, జనరేటర్లు ఏర్పాటు చేయా లని, అవసరమైన ప్రాంతా ల్లో అదనపు లైటింగ్ కల్పిం చాలని సూచించారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివా రణకు అనుభవజ్ఞులైన ఈ తగాళ్లు, లైఫ్‌జాకెట్లు, బోట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విగ్రహాలను తరలించే వాహనాలకు ఇ బ్బందులు కలగకుండా రాక పోకల మార్గాలను ముందు గానే గుర్తించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.

## ఆదిలాబాద్‌లో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ సర్పంచులు, ఉప సర్పంచులకు శిక్షణ



### గ్రామీణ పాలనపై అవగాహన కల్పించడమే శిక్షణలక్ష్యం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్

## 25 బొగ్గు గనుల వేలానికి కేంద్రం నోటిఫికేషన్

**తెలంగాణలో శ్రావణపల్లి ఓసీపీ, కోయగూడెం బ్లాక్--3**


AUCTION OF COAL MINES FOR SALE OF COAL

LIST OF COAL MINES

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** బొగ్గు విక్రయానికి సంబంధించి దేశవ్యాప్తంగా 25 బొగ్గు గనులను వేలం వేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17, 2026న ప్రకటించింది. బొగ్గు గనుల ప్రత్యేక నిబంధనల చట్టం--2015 కింద 26వ విడత, గనులు--ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం--1957 కింద 16వ విడత వేలం నిర్వహించనున్నారు. మొత్తం 25 గనుల్లో అన్వేషణ పూర్తయినవి, పాక్షికంగా అన్వేషించిన గనులు ఉన్నాయి. వేలానికి ప్రతిపాదించిన గనుల్లో తెలంగాణకు చెందిన శ్రావణపల్లి ఓసీపీ, కోయగూడెం బ్లాక్--3 కూడా ఉన్నాయి. ఈ రెండు గనులు గనులు--ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం--1957 పరిధిలోకి వస్తుండగా, రెండూ అన్వేషణ పూర్తయిన గనులుగా తెలిపారు.రాష్ట్రాల వారీగా బొగ్గు గనుల వివరాలు ఇలా ఉన్నాయి . న్యూ పాత్రపారా నార్త్ -- (ఒడిశా రాష్ట్రం) -- సిఎంఎస్‌పి -- అన్వేషణ పూర్తయింది. పటాల్ ఈస్ట్ (వెస్ట్రన్ పార్ట్) -- (జార్ఖండ్ రాష్ట్రం) -- సిఎంఎస్‌పి -- అన్వేషణ పూర్తయింది. కోసర్ డోంగర్‌గావ్ (మహారాష్ట్ర రాష్ట్రం) -- సిఎంఎస్‌పి -- అన్వేషణ పూర్తయింది. నువాగావ్ టెలిసాహి -- (ఒడిశా రాష్ట్రం) -- సిఎంఎస్‌పి -- అన్వేషణ పూర్తయింది. నార్త్ ఆఫ్ అర్ఖపాల్ శ్రీరాంపూర్ -- (ఒడిశా రాష్ట్రం) -- సిఎంఎస్‌పి -- పాక్షిక అన్వేషణదనెరడ్ మాలేగావ్ -- (మహారాష్ట్ర రాష్ట్రం) -- సిఎంఎస్‌పి -- అన్వేషణ పూర్తయింది. ఝార్పలాం థాంగర్‌ఘాట్ (సవరించినది) -- (ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. కరిచ్చాపర్ వెస్ట్ -- (ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ అన్వేషణ పూర్తయింది. నవాగావ్ ఈస్ట్ -- (ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. నవాగావ్ వెస్ట్ -- (ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. రాజ్‌ధర్ -- (జార్ఖండ్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. గోలా -- (జార్ఖండ్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. కబితీర్థ -- (పశ్చిమ బెంగాల్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. తార్రా -- (పశ్చిమ బెంగాల్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది.

**తెలంగాణకు చెందిన రెండు గనులు.....**

శ్రావణపల్లి ఓసీపీ -- (తెలంగాణ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. పాథ్‌ఖురి పిపారియా నార్త్ -- (మధ్యప్రదేశ్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- పాక్షిక అన్వేషణ పాథ్‌ఖురి పిపారియా సౌత్ -- (మధ్యప్రదేశ్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- పాక్షిక అన్వేషణ. మందార్ పార్వత్ -- (బీహార్ రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. మిర్జాగావ్ నార్త్ (బీహార్ రాష్ట్రం) ఎంఎండీఆర్ అన్వేషణ పూర్తయింది. మిర్జాగావ్ సౌత్ -- (బీహార్ రాష్ట్రం) ఎంఎండీఆర్ అన్వేషణ పూర్తయింది. బంధా నార్త్ (మధ్యప్రదేశ్ రాష్ట్రం) ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. బైసి -- (ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం) ఎంఎండీఆర్ -- పాక్షిక అన్వేషణ. మీనాక్షి సెంట్రల్ -- (ఒడిశా రాష్ట్రం) -- ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. కోయగూడెం బ్లాక్--3 (తెలంగాణ రాష్ట్రం) ఎంఎండీఆర్ -- అన్వేషణ పూర్తయింది. నామ్చిక్ ఈస్ట్ (సవరించినది) (అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రం) -ఎంఎండీఆర్ అన్వేషణ పూర్తయింది. మొత్తం 25 బొగ్గు గనుల్లో 22 గనులు అన్వేషణ పూర్తయినవిగా, మూడు గనులు పాక్షికంగా అన్వేషించినవిగా జాబితాలో పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన శ్రావణపల్లి ఓసీపీ, కోయగూడెం బ్లాక్--3లు ఈ వేలం జాబితాలో ఉండటం రాష్ట్ర బొగ్గు రంగంలో ప్రాధాన్యం సంతరించుకుంది.

## గూడెం సత్యనారాయణ స్వామి కాలనీలో ఘనంగా కుంకుమార్చన, అన్నదానం



**దండేపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**దండేపల్లి మండలం గూడెం గ్రామంలోని సత్య నారాయణ స్వామి కాలనీలో వెలసిన గణపతి మండపం వద్ద మహిళలు కుంకుమార్చన పూజలను ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీ మహిళలందరూ ఒకటై భక్తి శ్రద్ధలతో విశేష కుంకుమార్చన కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం గణనాథుడిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పరిసర ప్రాంతాల భక్తులు, గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. స్వామివారి కృపతో కాలనీవాసులంతా సుఖసంతోషాలతో ఉండాలని పూజారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు మరియు గ్రామస్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబిలపు శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 38వ డివిజన్ రాజరాజేశ్వర కాలనీలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎస్ఆర్ఆర్ కాలనీ అధ్యక్షులు అంబిలపు శ్రీనివాస్‌ను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. రాజరాజేశ్వర కాలనీ వాసులు, శ్రీ అభయాంజనేయ స్వామి గణేష్ మండలి దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబిలపు శ్రీనివాస్‌కు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ ఎస్ఆర్ఆర్ కాలనీ అధ్యక్షులుగా శ్రీనివాస్ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నారని తెలిపారు. అంకితభావంతో పనిచేసే మనస్తత్వం కలిగిన శ్రీనివాస్‌కు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయిలో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి, మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి శ్రీనివాస్ మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వర కాలనీ వాసులు, శ్రీ అభయాంజనేయ స్వామి గణేష్ మండలి దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి

**చోర్పల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఉప సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, చోర్పల్లి ఉప సర్పంచ్ చిట్ల నారాయణ అన్నారు. ఆసిఫాబాద్ మండలం చోర్పల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కమ్మరి పెంటయ్య, ఉప సర్పంచ్ చిట్ల నారాయణ, వార్డు సభ్యులు కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా చిట్ల నారాయణ మాట్లాడుతూ.. అర్హత ఉన్న ఏ ఒక్క కుటుంబం కూడా సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే లక్ష్యమని తెలి పారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కా రానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మూలంలిసర్పంచ్ కళావతి నందునాయక్



**జన్నారం,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి)**సమతుల్య ఆహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మూలమని జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్ అన్నారు.శుక్రవారం రోజున జన్నారం లోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అజ్మీర కళావతి-నందు నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమతుల్యమైన, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సరైన పౌష్టికాహారమే శరీరానికి ఔషధంగా పనిచేస్తుందన్నారు. మానవ జీవితంలో మొదటి 1000 రోజులు అత్యంత కీలకమైనవని, ఇది గోల్డెన్ పీరియడ్ లాంటిదని తెలిపారు. గర్భం దాల్చిన నాటి నుండి పిల్లలకు రెండేళ్లు వచ్చే వరకు మంచి పౌష్టికాహారం అందించడం వల్లనే బిడ్డ ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకునేలా కుటుంబంలోని పురుషులు బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. చివరగా పోషణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ పి.వాణి, గ్రామ ఉప సర్పంచ్ మహ్మద్ నయీం, వార్డు సభ్యులు ఎం.డి.అత్తర్, అంగన్వాడీ టీచర్లు సుజాత, పార్వతి, సునీత, అంగన్వాడీ ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలబాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్యూలకు చెక్.. ఫోన్‌తోనే కరెంట్ బిల్లు!

**డిజిటల్ చెల్లింపులతో సమయం, శ్రమ ఆదా**

**ఏటా 10 శాతం మేర పెరుగుతున్న ఆన్‌లైన్ చెల్లింపులు**

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** విద్యుత్ బిల్లుల చెల్లింపులను సులభతరం చేసేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపు విధానాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. వినియోగదారులు ఇంటి వద్ద నుంచే మొబైల్ ఫోన్ ద్వారా బిల్లులు చెల్లించుకోవచ్చన్నారు. గతంలో బిల్ కలెక్షన్ కేంద్రాలకు వెళ్లి క్యూలో నిలబడి బిల్లులు చెల్లించాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ విధానంతో ఆ ఇబ్బందులు తప్పుతున్నాయని చెప్పారు. గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, భీమ్ తదితర యాప్‌లతో పాటు భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్) పరిధిలోని బ్యాంకింగ్ యాప్‌ల ద్వారా కూడా బిల్లులు చెల్లించవచ్చన్నారు.

**టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌తో మరింత సులువు**

ఆండ్రాయిడ్ ఫోన్‌లోని గూగుల్ ప్లే స్టోర్ నుంచి టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, విద్యుత్ కనెక్షన్‌కు సంబంధించిన యూఎస్‌సీ నంబర్‌ను నమోదు చేసుకోవచ్చన్నారు. దీంతో ప్రతి నెలా బిల్లు వివరాలను తెలుసుకోవడంతో పాటు మొబైల్ నుంచే చెల్లింపులు చేయవచ్చని తెలిపారు. బిల్లు మొత్తం, ఇతర వివరాలపై ముందస్తు సమాచారం అందడంతో సకాలంలో చెల్లించే అవకాశం ఉంటుందన్నారు.

**1.28 లక్షలకు చేరిన ఆన్‌లైన్ చెల్లింపులు**

ఆసిఫాబాద్ సర్కిల్‌లో డిజిటల్ చెల్లింపులు చేసే వినియోగదారుల సంఖ్య ఏటా పెరుగుతోందని ఎస్ఈ వెల్లడించారు. 2024--25 ఆర్థిక సంవత్సరంలో 1,05,137 మంది ఆన్‌లైన్ ద్వారా బిల్లులు చెల్లించగా, 2025--26లో ఆ సంఖ్య 1,28,552 మందికి పెరిగిందన్నారు. సుమారు 22 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. డిజిటల్ చెల్లింపులతో ప్రయాణ ఖర్చు, సమయం, శ్రమ ఆదా అవుతాయని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, దూర ప్రాంతాల వినియోగదారులకు ఈ విధానం ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అందుబాటులో ఉన్న డిజిటల్ సౌకర్యాలను వినియోగించుకుని విద్యుత్ బిల్లులను సురక్షితంగా, సకాలంలో చెల్లించాలని ఎస్ఈ ఉత్తమ్ జాడే కోరారు.




# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం



దప్పు వాయిద్యాల నడుమ పోలీస్ అధికారులు, సిబ్బంది, పిల్లలు, మహిళలు కోలాటాలు, ఆటపాటలతో ఉత్సాహంగా





**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలు వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము ప్రారంభించిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా మహాగణపతిని ప్రార్థించినట్లు చెప్పారు. పోలీస్ శాఖ సూచనల మేరకు ఆయా గణేష్ మండపాల నిర్వాహకులు, యువత తగిన జాగ్రత్తలు తీసుకోవడం అభినందనీయమన్నారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ సూచించారు. అనంతరం కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని గణనాథుని శోభాయాత్రను సీపీ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. డప్పు వాయిద్యాల నడుమ పోలీస్ అధికారులు, సిబ్బంది, పిల్లలు, మహిళలు కోలాటాలు, ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొంటూ గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు బీమేష్, శ్రీనివాస్, ఆర్ఐలు శేఖర్, రమేష్, దామోదర్, మల్లేశం, సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు తిరుపతి, సంయుక్త కార్యదర్శి ఓంకార్, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎం ఎస్టేట్స్ (కార్పోరేట్) జి. ఎస్.గోపాలరాజు ను సత్కరించిన శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జీఎం ఎస్టేట్స్ (కార్పోరేట్) జి. ఎస్.గోపాలరాజు శ్రీరాంపూర్ ఏరియాలో శుక్రవారం పర్యటించారు. జీఎం ఎస్టేట్స్ (కార్పోరేట్) గా బాధ్యతలు స్వీకరించాక తొలిసారి ఆయన శ్రీరాంపూర్ ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా అన్ని విభాగాల అధిపతులు, అధికారుల సమక్షంలో గోపాల రాజును శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగింటి శ్రీనివాస్ పూలమొక్కతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జీఎం ఎస్టేట్స్ కార్పోరేట్ గా పదోన్నతి పొందిన సందర్భంగా గోపాల రాజుకు శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ శుభాభినందనలు తెలియజేశారు. సంస్థ ఆస్తుల పరిరక్షణలో అత్యంత కీలకమైన ఎస్టేట్స్ జీఎంగా గోపాల రాజు తనదైన ముద్ర వేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. విధులలో ఎదురయ్యే సవాళ్లను తన నిబద్ధత, క్రమశిక్షణ, పనితీరుతో అధిగమించి... తన అనుభవంతో ఎస్టేట్ విభాగాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం కృష్ణ ప్రసాద్, ఏజీఎం ఫైనాన్స్ శ్రీధర్, డీజీఎం (పర్సనల్)ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజెఎం(ఫారెస్ట్) హరినారాయణ, ఎస్టేట్స్(మేనేజర్) వరలక్ష్మీ, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏరియా సర్వేయర్ నర్సింగ్ రావు, లా ఆఫీసర్ మల్లేష్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**జీసీడీవో శకుంతల**

**చెలిమేల పాఠశాల తనిఖీ**



**తిర్యాణి, సెప్టెంబరు 18 (ప్రజా జ్యోతి)**ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీసీడీవో శకుంతల అన్నారు. మండలంలోని చెలిమేల ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికల)ను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యాబోధన, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యాబోధన, భోజనం, వసతులు, ఇతర సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధన తీరుపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి, లోటుపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆమె పేర్కొన్నారు.

## టీఎస్ ఆర్టీసీలో ఎన్నికల నగారా

**గుర్తింపు సంఘం ఎన్నికలకు షెడ్యూల్ విడుదల**

**సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు.. అక్టోబర్ 9న పోలింగ్**

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ)లో గుర్తింపు సంఘం ఎన్నికలకు నగారా మోగింది. గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు కార్మిక శాఖ షెడ్యూల్‌ను విడుదల చేసింది. సీక్రెట్ బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు రిటర్నింగ్ ఆఫీసర్ అండ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్, హైదరాబాద్ తదితరులు ఎన్నికల షెడ్యూల్‌ను జారీ చేశారు. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 9, 2026న గుర్తింపు సంఘం ఎన్నికల కోసం పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. టీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న అర్హత కలిగిన కార్మికులు సీక్రెట్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదేవిధంగా అక్టోబర్ 14, 15, 2026 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అక్టోబర్ 17, 2026న ఎన్నికల ఫలితాలను అధికారులు ప్రకటించనున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో టీఎస్ ఆర్టీసీలోని వివిధ కార్మిక సంఘాలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించేందుకు సంఘాల ప్రతినిధులు, నాయకులు కార్మికులను కలుసుకుని తమ అభ్యర్థిత్వం, సంఘం విధానాలను వివరించేందుకు సిద్ధమవుతున్నారు.

## వెదురు వస్తువులతో పర్యావరణ పరిరక్షణ

**మేదరుల నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి: కలెక్టర్ కె.హరిత**





**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** వెదురుతో తయారు చేసిన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెదురును 'పేదవాడి కలప'గా అభివర్ణించారు. వెదురు మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని సూచించారు. మేదరులు తయారు చేసే వెదురు వస్తువులు తక్కువ ధరకు లభిస్తాయని, వాటిని కొనుగోలు చేయడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావచ్చన్నారు. మేదర కులస్తులు తమ సంప్రదాయ నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.మేదరుల సమస్యల పరిష్కారానికి అటవీ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన మేదర కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం మేదరులు తయారు చేసిన వెదురు వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. వెదురుతో తయారు చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను ఆమెకు అందజేశారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్, ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, జిల్లా మేదర సంఘం ప్రతినిధులు సులువ కనకయ్య, డీకొండ సత్యనారాయణ, మేదర కులస్తులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్‌లోనూ పెన్షనర్లకు రూ.30 లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పించాలి

### భూపాలపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కు సింగరేణి విశ్రాంత కార్మికుల వినతి



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పెన్షన్ పొందుతున్న సింగరేణి విశ్రాంత కార్మికులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరహాలో రూ.30 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని భూపాలపల్లి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం భూపాలపల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్‌కు అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి విశ్రాంత కార్మికులు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి పెన్షనర్లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.30 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్న నేపథ్యంలో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పెన్షన్ పొందుతున్న సింగరేణి విశ్రాంత కార్మికులకు కూడా ఇదే తరహాలో రూ.30 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న విశ్రాంత కార్మికులు, వారి కుటుంబాలకు ప్రమాద బీమా ఎంతో భరోసానిస్తుందని తెలిపారు. సింగరేణి విశ్రాంత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తమ డిమాండ్‌ను పరిశీలించి, రూ.30 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని బ్యాంక్ మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గుండేటి సమ్మయ్య, ఉపాధ్యక్షులు మాదుగుల సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గీట్ల రాజిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. సముద్రారెడ్డి, గోలి మోహన్‌రెడ్డి, రామస్వామి, ఐలయ్య, జంగ లక్ష్మారెడ్డి, జీల తిరుపతి, బందెల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జపాన్‌లో తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు

**టాంకాం--పోర్గీ మధ్య కీలక అవగాహన ఒప్పందం**



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జపాన్‌లో తెలంగాణ యువతకు నైపుణ్య ఆధారిత ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టాంకాం) కీలక ముందడుగు వేసింది. జపాన్‌కు చెందిన పోర్గీ కంపెనీ లిమిటెడ్‌తో టాంకాం శుక్రవారం సచివాలయంలో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, శక్తి శాఖ కార్యదర్శి దాసరి హరిచందన సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా టాంకాం ఎండీ కాంతి వెస్లీ, పోర్గీ కంపెనీ లిమిటెడ్ వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ కరుణ్ మల్హోత్రా ఒప్పందంపై సంతకాలు చేశారు. జపాన్‌లోని వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, ఆయా సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకోవడం పోర్గీ బాధ్యతగా వ్యవహరించనుంది. అభ్యర్థుల ఎంపిక, రిజిస్ట్రేషన్, ప్రాథమిక స్క్రీనింగ్, డాక్యుమెంటేషన్, జపనీస్ భాషా శిక్షణ, ఉద్యోగానికి ముందు నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను టాంకాం చేపట్టనుంది. జపాన్‌లో ఉద్యోగాలకు అవసరమైన వృత్తి నైపుణ్యాలు, జపనీస్ భాషా ప్రావీణ్యం, అక్కడి పని సంస్కృతి, జీవన విధానం తదితర అంశాలపై యువతకు అవగాహన కల్పించేలా రెండు సంస్థలు కలిసి ప్రత్యేక శిక్షణ విధానాన్ని రూపొందించనున్నాయి. తొలుత జపాన్‌లోని కన్సాయ్ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించి, అనంతరం ఇతర ప్రాంతాలకు కార్యక్రమాలను విస్తరించనున్నారు. తొలి ఏడాదిలో 400 నుంచి 500 మంది తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగాలు కల్పించే దిశగా రెండు సంస్థలు చర్యలు చేపట్టనున్నాయి. జపాన్‌లో ఉద్యోగాలు పొందేందుకు ఆసక్తి ఉన్న తెలంగాణ యువతకు టాంకాం ఇప్పటికే జపనీస్ భాషలో శిక్షణ అందిస్తోంది. విదేశాల్లో తెలంగాణ యువతకు సురక్షితమైన, పారదర్శకమైన, దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జపాన్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన తెలంగాణ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా టాంకాం తన కార్యక్రమాలను కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు .



## హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దగ్ధం.....

**బెజ్జూర్, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. మండల కేంద్రంలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజంలో కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ మహనీయులను కించపరిచే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న హమారా ప్రసాద్ పై ప్రభుత్వం తక్షణమే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, అతడిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మర్తిడి సర్పంచ్ మన్నెంవల్లి మల్లేష్, కుమ్మరి పోశన్న, దుర్గం దుర్గయ్య, రాంటెంకి తిరుపతి, డోంగ్రే చిత్రు, కోట పెంటయ్య, దుర్గం శంకర్, జోడి అశోక్, రాంటెంకి దిలీప్, చునార్కర్ భాస్కర్, దుర్గం బిటిన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కుంకుమ పూజలతో వినాయక మండపాల్లో ఆధ్యాత్మిక సందడి

## టి.ఎన్. అపార్ట్‌మెంట్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రోజువారీ పూజలతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దీంతో ఆయా మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పట్టణంలోని టి.ఎన్. అపార్ట్‌మెంట్, కాలేజీ రోడ్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా బిల్డర్ కుమారుడు శ్రీమతి, శ్రీ మమతా నవీన్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అపార్ట్‌మెంట్‌లోని మహిళా మణులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలను శాస్త్రోక్తంగా, ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలను శ్రీధర శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు స్వయంగా ఉత్సవ కమిటీగా ఏర్పడి గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ నిత్య పూజా కార్యక్రమాలతో పాటు భక్తులకు నిత్య అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. అలాగే ప్రతిరోజు సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులను, అపార్ట్‌మెంట్ వాసులను అలరిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు, యువకులు అనే తేడా లేకుండా అపార్ట్‌మెంట్‌లోని ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. దీంతో టి.ఎన్.



అపార్ట్‌మెంట్‌లో ప్రతిరోజూ పండగ వాతావరణం నెలకొంది. గణనాథుని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు అన్నప్రసాదం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తున్నారు. మంచిర్యాల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద కూడా ఉదయం నుంచే భక్తుల సందడి కనిపించింది. ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించడంతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథునికి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి మండపాలకు చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు, నిత్య పూజలు, అన్నప్రసాద వితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి.



చిన్నా పెద్దా అందరూ కలిసిమెలిసి ఉత్సవాల్లో పాల్గొంటుండటంతో మంచిర్యాల పట్టణంలో వినాయక నవరాత్రుల సందడి మరింత పెరిగింది

# స్లేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం

ప్రపంచ వేదికగా మారిన విద్యార్థుల గళం

**జన్నారం,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి)** విద్యార్థుల్లో అంతర్జాతీయ అంశాలపై అవగాహన, నాయకత్వ లక్షణాలు,వ్యక్తిత్వ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో స్లేట్ సీబీఎస్ఈ స్కూల్ మరియు స్లేట్ హై స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సెలెన్స్ పాఠశాలలో మోడల్ యునైటెడ్ నేషన్స్ ( ఎం యు ఎన్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నవోదయ విద్యాలయ సమితి, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ వై. యుగంధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణంగా పెద్ద పెద్ద నగరాల్లో, పెద్ద పెద్ద కార్పొరేట్ పాఠశాలల్లో మాత్రమే నిర్వహించే మోడల్ యునైటెడ్ నేషన్స్ లాంటి కార్యక్రమాన్ని జన్నారం లాంటి ప్రాంతంలో స్లేట్ గ్రూప్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిజంగా అదృష్టవంతులని, ప్రతి తల్లిదండ్రి ఈ కార్యక్రమ విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి



ని అభినందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పబ్లిక్ స్పీకింగ్, కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు, పరిశోధన, టీమ్ వర్క్, విమర్శనాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలు మెరుగుపడతాయని అన్నారు.అనంతరం స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణలో విద్యార్థుల పాత్ర, వారి బాధ్యతలను వివరించారు.మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో లో భాగంగా విద్యార్థుల ను యు ఎన్ ఎస్ సి, యునెస్కో, లోకసభ, ఇంటర్నేషనల్ ప్రెస్ అనే నాలుగు విభాగాలుగా ఏర్పాటు చేసి, వాటి నిర్వహణపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు వివిధ దేశాల



ప్రతినిధులుగా వ్యవహరిస్తూ ప్రపంచ శాంతి, భద్రత, అంతర్జాతీయ సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కుల అంశాలపై తమకు కేటాయించిన దేశాల విధానాలను అధ్యయనం చేసి సభలో ధైర్యంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా జన్నారం గ్రామ సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్ హాజరై మన ప్రాంతంలో స్లేట్ స్కూల్ ఉండడం మన అదృష్టమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు సుభాష్ రెడ్డి, సీబీఎస్ఈ స్కూల్ ప్రిన్సిపాల్ షిరీన్ ఖాన్, హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రియా శివ, ఉపాధ్యాయులు కృష్ణ, సంతోష్, ఫర్హీన్, చందన,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి





**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**

**మంచిర్యాల, 18,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసుల ఆధారంగా చేపట్టిన హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. చెన్నూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులతో సమీక్షను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రానున్న రెండు రోజుల్లో పురోగతి స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూరు గ్రామంలో రీ-సర్వేలో భాగంగా ప్రారంభమైన గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత ప్రణాళిక ప్రకారం సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన వి. రాములు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదాబైనామా, భూ భారతి, రీ-సర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్‌కు సంబంధించి విచారణలు పూర్తయిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.మండలంలోని మద్దికల్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించిన ఆయన సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 3 రద్దుపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**గిరిజనుల హక్కులపై రాజీ లేని పోరాటం**

**ప్రత్యేక అవకాశాలను పునరుద్ధరించాలి**



**ఖానాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** గిరిజనులకు మేలు కల్పించే జీవో నెంబర్ 3రద్దు చేయడం పట్ల తెలంగాణ శాసనసభలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం జరిగిన సభలో గళం విప్పారు జీవో నంబర్ 3 రద్దు అంశాన్ని గిరిజనులకు కేవలం ఉద్యోగాలు, విద్యకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, షెడ్యూల్డ్ ప్రాంతాల పరిధిలో గిరిజనుల ప్రయోజనాలకు సంబంధించిన మరిన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. 3తో పాటు ఇతర నిబంధనలు, సుమారు 29 రకాల జీవో లు రద్దు కావడంతో గిరిజన ప్రాంతాల ప్రజల హక్కులు, అవకాశాలపై ప్రభావం పడుతోందని వివరించారు పోలీస్ శాఖలో ప్రత్యేక స్థానం కల్పించాలి గిరిజన యువతకు 75% పోలీస్ ఉద్యోగాలు పక్క రాష్ట్రాల్లో కల్పించే విధంగా తెలంగాణలోనూ ప్రత్యేక అవకాశం కల్పించాలని కోరారు ఆంధ్రప్రదేశ్‌లో కూడా గిరిజన ప్రాంతాల ఆదివాసీ యువతకు 75% అవకాశాలు కల్పిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సభ ద్వారా తెచ్చారు గిరిజన ప్రాంతాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో ఎదురవుతున్న ఫారెస్ట్, రెవెన్యూ సమస్యలు, విద్యుత్ స్తంభాల మార్పిడి, పారిశుద్ధ్యం, రెవెన్యూ సర్టిఫికెట్ల జారీ వంటి సమస్యలను కూడా ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన ప్రాంతాల ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, హక్కులు, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో గుజ్జు పటేల్ కోరారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సుద్దాల శ్రీనివాస్‌ను జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూద్మేత విశ్వనాథ్‌రావు, జైనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షైక్ రషీద్ శుక్రవారం శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో ఎస్సీ సెల్ మరింత బలోపేతం కావాలని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాథోడ్ రాందాస్, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు పెందోర్ ప్రకాశ్, సర్పంచ్ మెస్రం భూపతి, మాజీ ఎంపీటీసీ హైమద్‌ఖాన్, మాజీ ఎంపీపీ మెస్రం అంబాజీరావు, చిర్లే లక్ష్మణ్, షైక్ జామిల్, దండుగుల మహేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు సుద్దాల ఆనంద్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అటవీని రక్షించాల్సిన బాధ్యత స్థానిక ప్రజలదే

**ప్రకృతికి మూలం వృక్షాలే**

**ఎఫ్ డి ఓ కడారి అనిత**




**ఖానాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి )**అటవీనీ రక్షించాల్సిన బాధ్యత స్థానికులదేనని పర్యావరణానికి మూలం వృక్షాలేనని ప్రకృతి ప్రసాదించిన అడవిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్ అధికారిని కడారి అనిత అన్నారు పలు ప్రాంతాల్లో అటవీ క్షేత్రాధికారి (ఎఫ్ ఆర్ ఓ )గా పని చేస్తూ నిజాంబాద్ జిల్లా కమ్మరపల్లి నుండి పదోన్నతి పై ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్ అధికారినిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ టైగర్ జోన్ పరిధిలో గల ఖానాపూర్ అటవీ డివిజన్లో అపారమైన అడవుల తో పాటు అటవీ సంపద కూడా సమృద్ధిగా ఉందని వాటన్నిటిని కాపాడవలసింది ప్రజలేనని అన్నారు అధికారులు కొన్నాళ్లు మీ ప్రాంతాల్లో పనిచేసి తిరిగి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోతుంటారని కానీ ప్రజలు ఇక్కడే స్థిర నివాసా జీవనం సాగిస్తున్నందున పర్యావరణాన్ని రక్షిస్తూ మంచి వాతావరణంతో ఆరోగ్యానికి మూలమవుతున్న అటవీని అటవీ సంపాదనను పూర్తిగా కాపాడవలసింది ప్రజలేనని. అన్నారు తమ విధి నిర్వహణలో డివిజన్లోని ప్రజలందరూ అటవి సంరక్షణతో పాటు ఇతరత్రా సూచనలు సలహాలు అందించి తమకు సహకరించాలని కోరారు తెలంగాణ జిల్లాల్లో అత్యంత అడవితో ఆహ్లాద వాతావరణం కలిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని అడవి ఒకటని అన్నారు ఖానాపూర్ డివిజన్ పరిధిని సుపారి కేంద్రంగా మార్చి పులుల నివాసాన్ని ఏర్పరచేవిధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని భావితరాల బాగోగులకు అడవి సురక్షితమని ఆరోగ్యపరంగా తిరిగి పాత తరంలా సిటీలో మెలుగుతున్న వారంతా వారంలో ఒక రోజైనా అటవీ ప్రాంతాల్లో ఈ విహార యాత్రలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకునే పరిస్థితి నెలకొందని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలంతా అడవిని కాపాడేందుకు, ముఖ్యంగా ఈ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ఇప్పటి స్వలాభం వదిలి భావితరానికి లబ్ధి చేకూర్చే విధంగా సహకరించాలని ఎఫ్ డి ఓ అనిత ఖానాపూర్ డివిజన్ ప్రజల్ని పత్రికా ముఖంగా కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేంద్రతో కలిసి సందర్శించారు. తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సకల సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్, భవనం శిథిలావస్థకు చేరుకున్నందున నూతన



భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని నక్కలపల్లి గ్రామంలోని జి.పి.



కార్యాలయాన్ని సందర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన విచారణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో స్పష్టంగా నమోదయ్యేలా జాబితాను రూపొందించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలి

## విద్యార్థుల వసతి గృహానికి రెండు ఎకరాల స్థలం, రూ.2 కోట్ల నిధులు ఇవ్వాలి

## సంఘం కుటుంబ సభ్యత్వం తీసుకోవాలి: సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్)కు సంబంధించిన కుటుంబ సభ్యత్వ నమోదుకు రూపొందించిన వెబ్‌సైట్‌ను శుక్రవారం మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రెస్ క్లబ్ హాలులో ఆవిష్కరించారు. తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగాం రాజారాం పటేల్ ఆధ్వర్యంలో, మంచిర్యాల పట్టణ మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షుడు పానుగంటి శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ, తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదు ద్వారా రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా ఎంత ఉందో కచ్చితంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నప్పటికీ సంఘం వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వం పొందవచ్చన్నారు. తెలంగాణలో ఒకప్పుడు మొదటి స్థానంలో ఉన్న తమ కుల జనాభా ప్రస్తుతం ఐదో స్థానానికి పడిపోయిందని, జనాభా లెక్కల్లో తమ జనాభాకు తగిన ప్రాతినిధ్యం కనిపించడం లేదని కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు. దీని కారణంగా రాజకీయంగా వెనుకబడటంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో కూడా నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మున్నూరు కాపులకు న్యాయం జరుగుతుందని భావించామని, అయితే గత ప్రభుత్వం తమ సమస్యలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత




ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. మున్నూరు కాపులలో మరో ఎనిమిది కులాలను చేర్చేందుకు కొంతమంది ప్రయత్నించగా, సంఘం వాటిని అడ్డుకుందని తెలిపారు. సంఘం తిరస్కరించిన కులాలకు చెందిన వ్యక్తులు వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వం పొందినట్లయితే గ్రామ, మండల కమిటీల ద్వారా విచారణ నిర్వహించి, అవసరమైతే సభ్యత్వాన్ని తొలగిస్తామని తెలిపారు . మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రకటించడమే తప్ప ఇప్పటివరకు తగిన నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ. 1,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలో బాలబాలికల విద్యార్థుల వసతి గృహం నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధులు




మంజూరు చేయాలని కోరారు. అనంతరం మున్నూరు కాపు పటేల్స్ సంఘం కుటుంబ సభ్యత్వ నమోదు వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా సంఘం నాయకులు ఆకుల సత్తయ్య పటేల్, నల్ల శంకర్ పటేల్, గొంగళ శంకర్ పటేల్, పల్లె భూమేష్ పటేల్, చల్లా నరేష్ పటేల్, శ్రీపతి శ్రీనివాస్ పటేల్, శ్రీపతి సురేష్ కుమార్ పటేల్, నరెడ్ల శ్రీనివాస్ పటేల్, ఆర్. శ్రీనివాస్ పటేల్, గుర్రము సతీష్ పటేల్, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాశ రాజు పటేల్, జిల్లా యూత్ కమిటీ సభ్యులు ఆకుల మహేందర్, ఎడ్ల అజయ్, పానుగంటి సంపత్, అగ్గు మనోహర్, కర్రె ప్రవీణ్ కుమార్, ముదం నందు, అక్షయ్, కే. దేవరాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఐకే గ్రూప్ నూతన ఉపాధ్యక్షుడిగా శీలం చిన్నయ్య

## కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం భద్రతా సామాగ్రి కొరతను వెంటనే పరిష్కరించాలి

## సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇంటక్ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఐకే గ్రూప్ నూతన బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన శీలం చిన్నయ్య పరిచయ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇంటక్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, శ్రీరాంపూర్ బ్రాంచ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇంటక్ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు నాయకత్వంలో ఓపెన్ కాస్ట్ పిట్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు శీలం చిన్నయ్యను ఓపెన్ కాస్ట్ కార్మికులు, అధికారులు, సిబ్బందికి పరిచయం చేశారు. మహిళా కార్మికులతో పాటు కార్మికులు పూలవర్షం, బాణాసంచాతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలబొకేలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ, ఇంటక్ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు శ్రీరాంపూర్ ఏరియాలో రానున్న గుర్తింపు సంఘం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సింగరేణిలో అతిపెద్ద ఏరియాగా ఉన్న శ్రీరాంపూర్‌లోని అండర్‌గ్రౌండ్ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు, వివిధ డిపార్ట్‌మెంట్లలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కేంద్ర కోర్ కమిటీ సమిష్టి నిర్ణయం మేరకు అదనంగా ముగ్గురు ఉపాధ్యక్షులను నియమించినట్లు తెలిపారు . సింగరేణి కార్మికులకు సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారంతో పాటు స్వంత ఇంటి పథకం, పెర్క్‌పై ఆదాయపు పన్ను చెల్లింపులు, మెరుగైన క్యాడర్ స్కీమ్ తదితర హక్కుల సాధన కోసం ఇంటక్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అదేవిధంగా గనులు, ఓపెన్ కాస్ట్‌లు, వివిధ డిపార్ట్‌మెంట్లలో స్పేర్ మెటీరియల్స్, రక్షణ సామాగ్రి కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. కార్మికుల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా యాజమాన్యం వెంటనే అవసరమైన సామాగ్రిని సమకూర్చాలని డిమాండ్ చేశారు. నూతన ఉపాధ్యక్షుడు శీలం చిన్నయ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసంతో బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా నియమించిన డాక్టర్ బి. జనక్ ప్రసాద్, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, పి. ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావుతో పాటు ఇతర పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, రక్షణ, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కార్మికులకు మేలు జరిగేలా ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు కలవేని శ్యామ్, జనరల్ సెక్రటరీ జీవన్ జోయల్, పిట్ కార్యదర్శి ఓరం జగన్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రమేష్, అన్ని షిఫ్ట్‌ల నాయకులు, కార్మికులు, మహిళా కార్మికులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీవో హౌసింగ్ కాలనీలో నాలుగో రోజు మహా అన్నదానం

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు త్వరలో పరిష్కారం కావాలి

## టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నాలుగో రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి, టీఎన్జీవో ఫారెస్ట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు శ్రీమతి శ్రీ పొన్న స్వప్న మల్లయ్య పుణ్య దంపతులు, శ్రీమతి శ్రీ హనుమాండ్ల విమల రాఘవరెడ్డి పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ఈ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, టీఎన్జీవో ఫారెస్ట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు పొన్న స్వప్న మల్లయ్య శ్రీ సిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ తొలగిపోయి త్వరలోనే పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. అనంతరం సిరిసిల్ల చేనేత కార్మికులు స్వయంగా నేసిన అగ్గిపెట్టలోని పట్టు శాలువాను శ్రీ సిద్ధి వినాయకునికి బహుకరించారు. టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ





అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ కాలనీలో కొలువుదీరిన శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులతో త్వరలోనే పరిష్కారం కావాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ సిద్ధి వినాయక మండలి వద్ద దాతల సహకారంతో ప్రతిరోజూ మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు, నాయకులు, కాలనీ ప్రజలు, మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు దేశ్‌పాండే, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీమతి శ్రీపతి మంజుల బాపురావులను టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథి శ్రీనివాసరావు దేశ్‌పాండే, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులు కలిసి అన్నదాన కార్యక్రమానికి సహకరించిన పొన్న స్వప్న--మల్లయ్య, హనుమాండ్ల విమల--రాఘవరెడ్డి పుణ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్ష, కార్యదర్శులు గుండేటి యోగేశ్వర్, కస్తూరి నాగేశ్వర్, హౌసింగ్ సొసైటీ నాయకులు పుప్పాల హనుమంతరావు, శ్రీపతి బాపురావు, సైండ్ల మొండయ్య, బొడ్డు శ్రావణ్ కుమార్, భూముల రామ్మోహన్, సతీష్ కుమార్, తిరుపతి రెడ్డి, సునీత, ఎన్. సత్యనారాయణ, టి. తిరుపతి, రాంకుమార్, రాజేందర్, బెక్కం ఉషన్న తదితర టీఎన్జీవో కాలనీ నాయకులు, మహిళలు, సభ్యులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 18,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి సమర్పిస్తున్న ధ్రువపత్రాలను భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, అనర్హులు, మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల పేర్లను నిబంధనల ప్రకారం గుర్తించి అవసరమైన సవరణలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే నిర్ణీత గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ నమోదులను గుర్తించి అధికారులకు తెలియజేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.రాష్ట్రంలో అక్టోబర్ 1, 2026ను అర్హత తేదీగా తీసుకుని ఎస్ఐఆర్-2026 ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆమోదించిన సవరించిన కార్యాచరణ ప్రకారం ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు గడువు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాలపై నోటీసులు జారీ చేసి పరిష్కరించే ప్రక్రియ ఆగస్టు 17 నుంచి నవంబర్ 5 వరకు కొనసాగుతుందని, నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.సవరించిన కార్యాచరణను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు నిర్ణీత గడువులోగా ప్రక్రియను వేగవంతంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీలు తమ తరఫున బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు.ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సవరించిన కార్యాచరణను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు పరస్పర సహకారంతో పనిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములుతో కలిసి జిల్లా పౌర సరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, సహకార, కార్మిక శాఖల అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశంను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, ఇతర ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులకు ముందుగానే ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, కొనుగోలు నిబంధనలు, విధానంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు.పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను సమన్వయం చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ధాన్యం నాణ్యత, తేమ శాతం, ప్రమాణాలు, నిబంధనలు, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన చర్యలను సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకోవాలని, కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలు అందేలా చూడాలని ఆదేశించారు.రైతులకు ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జరిగేలా బ్యాంకింగ్ వ్యవస్థను సమన్వయం చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బ్యాంకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సంఘాల ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో తూకం, ధాన్యం రాక, నిల్వ, రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.కార్మిక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్, బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను నిర్ధారించాలని, కార్మికుల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 63 విస్తరణలో అవార్డుల జారీ వేగవంతం చేయాలి

**దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**జిల్లాలో జాతీయ రహదారి 63 విస్తరణలో భాగంగా అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఆర్డీఓ శ్రీనివాస్ రావుతో కలిసి జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 63 విస్తరణలో భూసేకరణకు సంబంధించిన అవార్డుల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో తల్లీబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం



**నేరడిగొండ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అంగన్‌వాడీ సిబ్బంది తెలిపారు. పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని గుత్పాల గ్రామం ఏడబ్ల్యూసీ-1 కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, గర్భిణులకు పోషకాహారం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా '1000 రోజుల ప్రాముఖ్యత'పై వివరించారు. గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు 24 నెలల వయస్సు వచ్చే వరకు కాలం ఎంతో కీలకమని తెలిపారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని సూచించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు అందించి, ఏడు నెలల నుంచి అనుబంధ ఆహారాన్ని ప్రారంభిస్తూ, పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య ఆహారం, పరిశుభ్రత, సరైన సంరక్షణ ఎంతో అవసరమని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, ఆయా, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడికి కలెక్టర్ భరోసా

**కుమారుడు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు..**

**అధికారులతో మాట్లాడి చర్యలు**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** కుమారుడు తన పోషణ, బాగోగులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ వృద్ధుడికి జిల్లా కలెక్టర్ కె. హరిత భరోసా కల్పించారు. కాగజ్‌నగర్ మండలం బోడేపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయానికి వచ్చి తన సమస్యను కలెక్టర్‌కు వివరించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ స్వయంగా వృద్ధుడి వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వృద్ధుడి పోషణ విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## దిమ్మాదుర్తిలో శ్రీహరిరావుకు ఘన స్వాగతం





**మామడ సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి)** స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. సరస్వతి కాలువ నీటి విడుదలపై గ్రామస్తుల అభినందనలు

మామడ: మామడ మండలం దిమ్మాదుర్తి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన శ్రీహరిరావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇటీవల రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి కాలువలో నీటి విడుదల కోసం ఆయన చేసిన కృషి, చొరవను గ్రామస్తులు గుర్తు చేసుకుంటూ ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు సాగునీరు అందేలా కృషి చేసినందుకు శ్రీహరిరావును గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి శ్రీహరిరావు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జెకె నగర్ వినాయక మండపంలో ఘనంగా కుంకుమ పూజ అన్నదానం



**ఖానాపూర్ సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి)** పట్టణంలోని జెకె నగర్ కాలనీలో నీ గణపతి మండపంలో పండితులచే శుక్రవారం సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పసుపు కుంకుమలతో అఖండ సౌభాగ్యవతులుగా సుఖశాంతుల తో మెలుగుతారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గణపతి విగ్రహాన్ని బండపాటి సుమాంజలి సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులు అంద చేశారు కుంకుమ పూజ అనంతరం భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో జెకె నగర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొడ్ల రమేష్ గుప్తా, గౌరవ అధ్యక్షులు పద్మ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి బోడ మల్లేష్, కోశాధికారి ఎలగందుల రమేష్ తోపాటు సభ్యులు, జెకె నగర్ కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కటకం సత్యనారాయణ ఎస్సైలు రాహుల్ గైక్వాడ్ వెంకటేశ్వరరావు మాజీ మార్కెట్ చైర్మన్ సక్కారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పొన్కల్‌కు ప్రశంసాపత్రం




**మామడ సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి)** పొన్కల్ స్వచ్ఛతా హి సేవా--2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొన్న జెడ్పీ హెచ్ఎస్ పొన్కల్ పాఠశాలకు ప్రశంసాపత్రం లభించింది. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం ఆధ్వర్యంలో ఈకో క్లబ్స్ ఫర్ మిషన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హి సేవా--2026 నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జెడ్పీహెచ్ఎస్ పొన్కల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన వ్యర్థాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చురుకైన భాగస్వామ్యాన్ని గుర్తిస్తూ ప్రశంసాపత్రాన్ని జెడ్పీహెచ్ఎస్ పొన్కల్‌కు అందించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పరిశుభ్రత, వ్యర్థాల వేరు చేయడం, పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించడం పట్ల స్థానికులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన పాఠశాల.. పరిశుభ్రమైన గ్రామం.. ఆరోగ్యకరమైన సమాజం అనే లక్ష్యంతో జెడ్పీహెచ్ఎస్ పొన్కల్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# సరస్వతి కాలువకు నీటి విడుదలతో రైతుల్లో హర్షం

## శ్రీహరి రావుకు పొన్కల్ విడిసి ఘన సన్మానం


**మామడ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) మామడ:** సరస్వతి కాలువకు సాగునీటిని విడుదల చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేసిన నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావుకు రైతులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు.నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు శ్రీహరి రావు ఈ అంశాన్ని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆయన చేసిన విజ్ఞప్తులు, కృషి ఫలితంగా ఎస్ఆర్ఎస్పీ సరస్వతి కెనాల్‌కు వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేశారు. దీంతో సోన్, లక్ష్మణ్‌చందా, మామడ మండలాల పరిధిలోని సరస్వతి కాలువ ఆయకట్టు రైతులకు సాగునీరు అందడంతో పాటు ఖానాపూర్ ప్రాంతం వరకు కూడా నీటి సరఫరా కొనసాగుతోంది.కాలువలో నీరు ప్రవహించడంతో సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. తమ సమస్యను ప్రభుత్వం,



అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన శ్రీహరి రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ పోన్కల్ రైతులు,గ్రామ విడిసి సభ్యులు స్థానిక నాయకులు సన్మానం నిర్వహించారు.రైతుల సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసి, సరస్వతి కాలువకు నీరు విడుదలయ్యేలా చొరవ చూపిన శ్రీహరి రావుకు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

# ఏడు దశాబ్దాలకు పైగా పూజలందుకుంటున్న కర్ర గణపతి





**పూర్వీకుల సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న సరిహద్దు గ్రామాల ప్రజలు**

**నాలుగు రాష్ట్రాల భక్తులు తరలిరాక**

**ఖానాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**హైందవ సాంప్రదాయంలో మొట్టమొదట పూజించే విఘ్నేశ్వరుడు వినాయకుని ఉత్సవాలు ప్రత్యేకమైన కర్రతో ఏర్పాటు చేసి ఏడు దశాబ్దాలకు పూజలు అందుకుంటున్న,నిర్మల్ జిల్లా కుబీర్ మండలం పల్సి గ్రామానికి రెండు కిలోమీటర్ల సమీపంలో గల మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన పాలజ్ గ్రామం దేశంలోనే ప్రసిద్ధి.1948 సంవత్సరంలో అప్పటి పూర్వీకులు నాటి పరిస్థితులలో కర్ర వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించి పూజించగా నేటికీ అదే సంప్రదాయం కొనసాగిస్తున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు కర్ర గణపతి భక్తులచే పూజలు అందుకుంటుంది.పాలజ్ గ్రామంలో 1948 సంవత్సరంలో ఆ గ్రామం తొ పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ప్లేగు కలరా వ్యాధులు వ్యాపించడంతో అదే సమయంలో వినాయక చవితి రావడంతో ఆ ప్రాంతమంలో నీ ప్రజలు అనారోగ్య బారిన పడటంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ప్రజల జీవన విధానానికి అంతరాయం ఏర్పడడంతో అందులోని కొంతమంది గ్రామ పెద్దలు కలిసి గణపతి దేవుని పూజిస్తే మన గ్రామానికి పట్టిన అరిష్టం తొలగుతుందని తలచి నాటి పెద్దలు భారతదేశంలోని ఎక్కడ లేని విధంగా కర్ర గణపతిని ప్రతిష్టించడానికి శ్రీకారం చుట్టారు. ఇందుకు అనుగుణంగా కర్ర గణపతి తయారు చేయించడానికి కొన్ని ప్రాంతాల్లో సంప్రదించినప్పటి సరియైన కర్ర గణపతి విగ్రహం తయారు చేయించడానికి వీలు కలగగా పోవడంతో నాటి నిర్మల్ కొయ్య బొమ్మల నకాషీ కళాకారులు గుండాజి వర్మను సంప్రదించగా ఆయన చేతిలో కర్ర గణపతి విగ్రహం అత్యంత సుందరంగా చెక్కబడింది. సుందరమైన కర్ర విగ్రహం తయారు చేయడంతో దాన్ని ఆ రోజుల్లో పాలజ్ గ్రామం లో అత్యంత వైభవంగా ప్రతిష్టించారు. పాలజ్ తో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఒక పండుగ వాతావరణంగా కర్ర గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి ఉత్సవాలను ప్రారంభించారు. కర్ర విగ్రహాన్ని ప్రతిష్టించి ఆ ప్రాంత ప్రజలందరూ పూజించడంతో కొద్ది రోజుల్లోనే పాలజి తో పాటు చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు ఆరోగ్యం మెరుగు పడడంతో కర్ర గణపతి పై ప్రజల్లో బలమైన కోరిన కోరికలు తీర్చే దేవుడిగా నమ్మకం ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు అదే కర్ర విగ్రహాన్ని వినాయక చవితి సందర్భంగా 11 రోజులపాటు ఘనంగా పూజలు చేసి ఆఖరి రోజు గ్రామంలో ఊరేగింపుగా జరిపి అత్యంత భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేసి తిరిగి అదేకర్ర విగ్రహాన్ని భద్రపరుస్తారు. 11 రోజులపాటు పాలజ్ గ్రామం లక్షలాది మంది భక్తులతో కిక్కిరిసిపోతుంది ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 11 రోజులపాటు మహా అన్నదాన దానాన్ని కూడా నిర్వహిస్తున్నారు. నిమజ్జనం సందర్భంగా వాగు వద్దకు తీసుకువెళ్లి ప్రజలందరూ పూజలు చేసి వాగు నీళ్లను విగ్రహంపై చల్లి తిరిగి దేవాలయానికి తీసుకువచ్చి కర్ర గణపతిని భద్రపరుస్తారు. పాలజ్ గ్రామానికి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కర్ర గణేష్ ని దర్శించుకో వడానికి సుమారు 7 లక్షల మంది కి పైగా భక్తులు తరలివచ్చి దర్శించుకుని వెళ్తుంటారు.ఇతర రాష్ట్రాల భక్తులు సైతం మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ కేవలం పరిసర నిర్మల్ జిల్లాతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర చత్తీస్గఢ్ మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి కర్ర గణపతి దర్శనం కొరకు భక్తులు వస్తున్నారు. భక్తుల రాక సందర్భంగా పాలాజ్ గణేష్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు కల్పిస్తున్నారు ఈ కర్ర వినాయకుని ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని పలు ప్రాంతాల్లోనూ ఖానాపూర్ మండలం దిలావర్పూర్ గ్రామాల్లో సైతం కర్ర వినాయకుని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు

## ఉత్సాహంగా ప్రశాంతంగా గణపతి నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలి

**హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ పిలుపు**



**ఖానాపూర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** హైందవ సాంప్రదాయంలో దైవ భక్తితో పాటు మొట్టమొదటగా పూజించే వినాయకుని విఘ్నేశ్వరుని నిమజ్జనాలు ఉత్సాహంగా శాంతియుతంగా కలిసి కట్టుగా గణపతి ఉత్సవాలు జరుపుకోవాలని ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజం సురేష్ పిలుపునిచ్చారు శుక్రవారం పట్టణంలోని వాసవి మాత ఆలయంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు పట్టణం లోని ఆయా గణపతి మండలికు చెందిన కమిటీ అధ్యక్ష కార్యద ర్శులతో పాటు బాధ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు అందరి అభిప్రాయాలను స్వీకరించి వాళ్ల వాళ్ల అభీష్టం మేరకు శోభాయాత్ర నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని సురేష్ అన్నారు ప్రశాంత నిమజ్జలకు సహకరించాలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కటకం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రశాంతంగా నిమజ్జనం జరిగేందుకు ఆయా గణేష్ మండలీల సభ్యులతో పాటు ప్రజలు సహకరించాలని కోరారు బందోబస్తు లేకుండా స్వచ్ఛందంగా శాంతియుత వాతావరణంలో సద్భావనలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యామ్ తో పాటు ఆయా కమిటీల బాధ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## అబ్దుల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**మోక్ష కర్ర గణపతిని దర్శించుకున్న ఎస్పీ జానకి షర్మిల**



**లోకేశ్వరం సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** నేటి సమాజంలో ఐక్యతగా ఉంటూ ఒకే కర్ర గణపతిని ప్రతిష్టించుకోవడం చాలా అభినందనీయమని ఆ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం చాలా ఉందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు శుక్రవారం రోజున మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన మోక్ష కర్ర గణపతిని పైసా ఏఎస్పీ సాయి కిరణ్ ముదోల్ సిఐ రవీందర్ లతో కలిసి గణపతిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు ఇలాంటి గ్రామాన్ని ఎక్కడ చూడలేదని గత 30 సంవత్సరాల నుండి ఒకే గణపతిని పెద్దల ఆచారాన్ని పాటించడం శుభ పరిణామం అని కొనియాడారు ఐక్యతకు మారుపేరుగా గ్రామ ప్రజలు సమిష్టి కృషితో గణేష్ ఉత్సవాలను 11 రోజులపాటు నిత్యాన్నదానాలతో పనిచేయడం అభినందించదగ్గ విషయమని ఆమె అన్నారు నేటి సమాజంలో ఇలాంటి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవడం చాలా అవసరం అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దడిగె జయలలిత లోకేశ్వరం ఎస్సై ప్రదీప్ గ్రామాభివృద్ధి కమిటీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జనానికి పక డ్బందీ ఏర్పాట్లు



ప్రశాంత వాతావరణంలో ఉత్సవం జరిగేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)**గణేష్ నిమజ్జనోత్స వాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘట నలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయం తో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ అఖిల్ మహా జన్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన నిమజ్జన ఘాట్లు, భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్ర ణ, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, భ ద్రత తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. భోరాజ్ పెన్‌గంగా నది, గ్రామీణ ప్రాంతంలోని చందా వాగు వద్ద నిమజ్జన ఘాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమ జ్జనోత్సవం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన ఘాట్ల వద్ద భారీ క్రేన్లు, విద్యుత్ దీపాలు, జనరేటర్లు ఏర్పాటు చేయా లని, అవసరమైన ప్రాంతా ల్లో అదనపు లైటింగ్ కల్పిం చాలని సూచించారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాల నివా రణకు అనుభవజ్ఞులైన ఈ తగాళ్లు, లైఫ్‌జాకెట్లు, బోట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విగ్రహాలను తరలించే వాహనాలకు ఇ బ్బందులు కలగకుండా రాక పోకల మార్గాలను ముందు గానే గుర్తించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, చెత్త తొలగింపు, తాగునీరు, వైద్య సిబ్బంది, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. నిమజ్జ నోత్సవం పూర్తయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటు లో ఉండి ఏర్పాట్ల ను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసర మైన సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికా రులకు సహకరించి నిమజ్జ న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని పెన్‌గంగా నదితీరం, చందావాగు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారుల్లో విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చే స్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిం చడంతో పాటు గస్తీ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. పెన్‌గంగా ప్రాంతం సరిహద్దు ప్రాంతం కావడంతో అంతర్రాష్ట్ర రాక పోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వివరించారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రజలు,ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, ఇతర శాఖల అధికారులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రా జేశ్వర్, అనూష, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్డీవో జగదీశ్వర్ రావు, రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, పంచాయ తీ రాజ్, విద్యుత్ శాఖల అధి కారులు, స్థానిక ప్రజ ప్రతి నిధులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువత ఉద్యోగ హక్కుల పరిరక్షణకు సీఎం రేవంత్ రెడ్డికి, గిరిజన మంత్రి లక్ష్మణ్ తో పాటు వినతి పత్రం

### సమర్పించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్, సహా పలువురు ఎమ్మెల్యేలు



**ఖానాపూర్ సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి )** ఏజెన్సీ, షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గిరిజన యువత ఉద్యోగ హక్కులను పరిరక్షించడంతో పాటు పోలీస్ నియామకాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఖానాపూర్ శాసనసభ్యులు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వైరా ఎమ్మెల్యే రాందాస్ మాలోత్ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హైదరాబాదులో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రధానంగా గిరిజన యువత ఉద్యోగ హక్కుల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానిక గిరిజన యువతకు పోలీస్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో గతంలో అమల్లో ఉన్న 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను పునరుద్ధరించి, 2026 పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లోనూ అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. గతంలో అమల్లో ఉన్న జీవో ఎంఎస్ నెంబర్ .109, తేదీ 17.06.1988 గెజిట్ నోటిఫికేషన్ చీశీ.49, తేదీ 10.05.2018 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానిక గిరిజనులకు కల్పించిన 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను పునఃపరిశీలించి అమలు చేయలని బొజ్జు పటేల్ కోరారు

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**సిరికొండ, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలకేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో సుమారు 500 జనాభా ఉన్న ప్రతి గ్రామం, గూడెం, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుం దని తెలిపారు. ఇందుకు కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ తోకల చందు మాట్లాడుతు తండాలును, గూడేలను గ్రా మ పంచాయతీలుగా మార్చి వాటికి ప్రత్యేక పరిపాల నా గుర్తింపు కల్పించిన ఘ నత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బియ్యాల మల్లేష్,రాయిగూడ సర్పంచ్ పెందుర్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గుండాల రాజారామ్, మాజీ కోప్షన్ సభ్యులు ఎక్బాల్, గొర్బెండ్ సంతోష్, జింక లక్ష్మణ్, షేక్ రంజాని, బోధాష్ గంగన్న, మల్లారెడ్డి, సాయిని నర్స య్య, భీంరావు పటేల్, నె ల్లూట్ల రాజు, సూర్య వంశీ రాజు, మిలన్ సుధాకర్, బో ధాష్ నడిపి గంగన్న, సూ ర్యవంశీ మారుతీ, గ్రామ ప్ర జలు, నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల శ్రమకు శిరస్సు వంచి నమస్కారం

**కార్మికుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం**

**కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి. కిషన్‌రెడ్డి**

**సింగరేణి కార్మికులకు కేంద్రమంత్రి ఆత్మీయ బహిరంగ లేఖ**

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి కార్మికులు పగలనక, రాత్రనక చీకటి గనుల్లో పనిచేస్తూ దేశంలోని కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం, విశ్వకర్మ జయంతి సందర్భంగా సింగరేణి కార్మిక సోదర, సోదరీమణులకు ఆయన ఆత్మీయ లేఖ రాశారు. దేశ ఇంధన భద్రతలో సింగరేణి కార్మికుల భాగస్వామ్యం ఎంతో విలువైనదని పేర్కొంటూ, వారి శ్రమకు తన తరపున, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వరుసగా రెండేళ్లుగా దేశ బొగ్గు ఉత్పత్తి బిలియన్ టన్నుల మైలురాయిని దాటడం వెనుక బొగ్గు గనుల్లో కార్మికులు చెమటోడ్చి చేస్తున్న శ్రమే ప్రధాన కారణమని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ విజయాల్లో సింగరేణి కార్మికుల భాగస్వామ్యం ఎంతో విలువైనదని అన్నారు. 135 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన సింగరేణి కేవలం బొగ్గు గనులు మాత్రమే కాదని, తరతరాల కార్మికుల కష్టం, వేలాది కుటుంబాల జీవనాధారం తెలంగాణకు గర్వకారణమన్నారు. కార్మికులు వెలికితీసే ప్రతి టన్ను బొగ్గు విద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలు, దేశ అభివృద్ధికి బలాన్ని అందిస్తోందన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు

**సింగరేణి పురోగతికి అన్ని విధాలా సహకారం: జి. కిషన్‌రెడ్డి**

బొగ్గు ఉత్పత్తి ఎంత ముఖ్యమో కార్మికుల ప్రాణాలకు రక్షణ అంతకంటే ముఖ్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. గనికి వెళ్లిన ప్రతి కార్మికుడు పని ముగించుకుని క్షేమంగా ఇంటికి చేరాలని, ప్రతి కార్మిక కుటుంబం ఎలాంటి ఆందోళన లేకుండా నిశ్చింతగా ఉండాలని ఆకాంక్షించారు. బొగ్గు ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణతో సమానంగా కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత వైద్య సహకారం, ఆర్థిక సాయం అందించడం మాత్రమే కాకుండా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు, సురక్షితమైన పని పరిస్థితులు, ఆరోగ్య పరీక్షలు, సకాలంలో వైద్యం అవసరమని అన్నారు. ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికుల భద్రతపైనా ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. కార్మికుల పిల్లలకు మంచి విద్య, కుటుంబాలకు మెరుగైన వైద్యం, వారి కష్టానికి తగిన గౌరవం లభించాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. సింగరేణి పురోగతికి తనవంతుగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలోని నైనీ కోల్‌బ్లాక్‌లో ఉత్పత్తికి అడ్డంకిగా ఉన్న అనుమతుల విషయంలో చొరవ తీసుకున్నామని, తాడిచర్ల-2, పీకేఓసీ-2 ఓపెన్‌కాస్ట్ బ్లాకులు సింగరేణికి దక్కేలా ప్రత్యేకంగా కృషి చేసినట్లు తెలిపారు. కోయగూడెం-3 కూడా సింగరేణికి దక్కే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు మరో 40--45 ఏళ్లపాటు తెలంగాణ, దేశ ఆర్థిక ప్రగతిలో సంస్థ కీలకపాత్ర పోషించేలా, కార్మికులు, ఉద్యోగులు, అధికారులతో పాటు వారి కుటుంబాల భవిష్యత్తుకు భద్రత కల్పించాలన్నదే తన ప్రయత్నమని వివరించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరచిపోలేని రోజని కిషన్‌రెడ్డి అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో భాగమైన రోజును గర్వంగా గుర్తుచేసుకుంటూ, స్వేచ్ఛ కోసం పోరాడిన వీరులకు, ప్రాణత్యాగం చేసిన అమరులకు, దేశ సమైక్యత, సమగ్రత కోసం కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులు అర్పించాలని




పిలుపునిచ్చారు. విశ్వకర్మ జయంతి శ్రమకు, వృత్తిపరమైన నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తుందని, కార్మికుల చేతుల్లోని నైపుణ్యం, పనిపట్ల నిబద్ధత దేశ నిర్మాణానికి పునాది అని అన్నారు. సెప్టెంబర్, 17 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం కూడా కావడంతో ఆయన 76వ పుట్టినరోజు సందర్భంగా సింగరేణి కార్మికుల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలన్న ప్రధానమంత్రి సంకల్పంలో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ దేశాభివృద్ధిలో మరింత ఉత్సాహంగా భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. "ఇది కేవలం ఒక లేఖ కాదు.. సింగరేణి కార్మికుల శ్రమకు నా కృతజ్ఞత" అని పేర్కొంటూ, కార్మికులు ఆరోగ్యంగా, భద్రంగా ఉండాలని, వారి కుటుంబాలు సంతోషంగా ఉండాలని, సింగరేణి మరింత అభివృద్ధి చెందాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆకాంక్షించారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి**

**పెన్‌గంగా, చందా వాగు నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)** గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. శుక్రవారం భోరాజ్ మండల పరిధిలోని పెన్‌గంగా నది తీరంతో పాటు ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని చందా వాగు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రత, పారి శుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, ట్రాఫిక్ని యంత్రణ తదితర ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. వెలుతురు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రదేశాలను గుర్తించాలని పోలీసు, ఆర్టీఓ అధికారులను



ఆదేశించారు. అత్యవసర పరిస్థి తుల్లో తక్షణమే స్పందించేలా వైద్య, అగ్నిమాపక, రెవె న్యూ తదితర శాఖల సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్‌గంగా నది వద్ద విగ్రహాల తరలింపు, నిమజ్జన ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. చందా వాగు వద్ద నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించి భక్తుల భద్ర తకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. ప్రభుత్వం సూచించిన భద్రతా, పర్యావరణ నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సి పల్ చైర్ పర్సన్ బండారి అ నూష, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్టీఓ జగదీశ్వర్ రావు, రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్





తదితర శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకుల చేరిక

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 18: (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని చిలుకూరి లక్ష్మి గార్డెన్‌లో తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, టీ పీ సీసీ ఎస్ సి డి వైస్ చైర్మన్ దుర్గం శేఖర్, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, అడ్డి భోజారెడ్డి, డీసీసీ ఎస్ సి డి చైర్మన్ పరమేశ్వర్, సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా మో తే బారికరావు, నక్క రాందాస్, మల్యాల మనోజ్, లింగంపల్లి ప్రసన్న కుమార్, తా రారవికుమార్, కత్తి గంగాధర్, జెల్ల మహేందర్, బట్టు మహేందర్, ఖంపెల్లి ఆనందరావు, మంద సురేష్, కల్లేపల్లి మల్లయ్య, సిందే సంజయ్, మహిళా నాయకు రాళ్లు నాతరి సరోజ, విజయ సురేఖ తదితరులతో పాటు సుమారు 50 మంది ముఖ్యకార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక సందర్భంగా నాయకులు మాట్లాడు తూ తెలంగాణలో అమల వుతున్న ఎస్సీ వర్గీకరణ, రాష్ట ప్రభుత్వ సంక్షేమ



కార్యక్రమాలు, మాదిగ సామాజిక వర్గానికి లభిస్తున్న రాజకీయ ప్రాధాన్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాదిగ సామాజికవర్గానికి మరింత ప్రాధాన్యత లభిస్తుందనే నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులు, కార్యకర్తలు భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షే మ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ గణేష్ నిమజ్జనం



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఇటీవల జిల్లాకు ఎయిర్పోర్ట్ మంజూరు కావడాన్నీ హర్షిస్తూ ప్రధాని




మోడీ, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కటౌట్‌లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి, విమాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కలెక్టర్ రాజర్షిషా ఫోటోలను ఏర్పాటు చేశారు. విమానంపై గణేష్ నిమర్జనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యే కంగా తయారు చేసిన విమానం నమూనా పై గణేష్ విగ్రహాన్ని ఉంచి నిమజ్జన శోభాయాత్ర చేపట్టారు.

# మరాఠాసంఘంఆధ్వర్యంలోఏఐసీసీ ఇన్‌చార్జ్ సావంత్ సచిన్‌కు ఘన సన్మానం

**ఆదిలాబాద్ జిల్లా మరాఠా సమాజం సమస్యలను ఏఐ సీసీ ఇన్‌చార్జ్ సావంత్ సచి న్ దృష్టికి తీసుకెళ్లిన మరా ఠా సంఘం నాయకులు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం మరాఠా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఏ ఐసీసీ ఇన్‌చార్జ్ సావంత్ సచిన్ కి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా మరాఠా సంఘం పెద్దలు సా వంత శివాజీ, సంతోష్, జా దవ్ నరేష్ శాలువాతో సావంత్ సచిన్ ని ఘనంగా స త్కరించారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లాలోని మ రా ఠా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, విద్య, ఉపాధి,సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను సావంత్ సచిన్ దృష్టికి తీసు కెళ్లారు. మరాఠా సమాజం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. మరాఠా సంఘం ప్రతినిధులు వివరించిన సమస్యలను సావంత్ సచిన్ సాను కూలంగా విని,



సమస్యల పరి ష్కారం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మరాఠా సమాజం అభివృద్ధి, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు.

## అసెంబ్లీలో కొమురం భీం కాలనీ వాసుల సమస్యలు ప్ర స్తావన

**ఎమ్మెల్యే పాయల శంకర్ చిత్రపటానికి పాలాభిషేకం**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమరం భీం కాలనీలో స్థానిక ఆదివాసీలతో కలసి ఆదిలాబాద్ ఎమ్మెల్యే శంకర్ చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా కొమురం భీం కాలనీ ఆదివాసీలు మాట్లాడుతూ ఆదిలాబాద్ శాసన సభ్యులు ఆదివాసీల ఆత్మ బంధువు పాయల్ శంకర్ శుక్రవారం అసెంబ్లీ లో కొమురం భీం కాలనీ ఆదివాసీలు గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఆదివాసులకు ఇళ్ల స్థలాలకు పట్టాలు, కరెంటు, నీళ్లు, విద్య, వైద్యం లేక కాలం వెల్ల దీస్తున్నారని, వారు ఎన్ని వినతులు చేసినా వసతులు కల్పించడం లేదని అన్నారు. తక్షణమే కొమురం బీం కాలనీ వాసులకు వసతులు కల్పించాలని అసెంబ్లీలో డిమాండ్ చేయడం చాలా సంతోష కరం అని, అభినందనీయం అని అన్నారు. ఆదివాసీల ఆత్మ బంధువు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కి చిత్రఫటానికి కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల తరఫున కొమురం భీం కాలనీ నిర్వహణ కమి టీ అభివృద్ధి కమిటీ పాలా భిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ దివస్




**ఇచ్చోడ, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడలో శుక్రవారం హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా హిందీ విభాగాధి పతి రాధా ఆధ్వ ర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాస్ మాట్లాడుతూ హిందీ భారతదేశంలో రాజ భా షగా, అధికారిక వ్యవహార భాషగా కీలక పాత్ర పోషి స్తోందని తెలిపారు. దేశంలో ని వివిధ రాష్ట్రాల ప్రజల మధ్య పరస్పర అవగాహన కు, జాతీయ సమైక్యతకు హిందీ భాష ఎంతో ఉపయో గపడుతుందని పేర్కొన్నా రు. విద్యార్థులు హిందీ భాష ను నేర్చుకోవడానికి సుము ఖంగా ఉండాలని, హిందీపై అవగాహన పెంపొందించు కోవడం వల్ల దేశంలోని వివిధ ప్రాంతాల్లో సులభంగా సంభాషించేందుకు అవకాశం కలుగుతుం దని అన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సత్య నారాయణ హిందీ భాష ప్రా ముఖ్యతను, దాని అవసరాన్ని విద్యా ర్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల పంపిణీ కర్య క్రమం నిర్వహించారు. ఈకా ర్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సరస్వతి, డాక్టర్ శరితా, డాక్టర్ జె.అ నితా, డాక్టర్ మధు, డాక్టర్ మురళి, సాంస్కృతిక సమ న్వయకర్త టి. నర్సయ్య, దయాకర్, అరుణ్, సుభాష్, మాధురి, తదితర అధ్యాప కులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆదిలాబాద్‌లో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ సర్పంచులు, ఉప సర్పంచులకు శిక్షణ

**గ్రామీణ పాలనపై అవగాహన కల్పించడమే శిక్షణలక్ష్యం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో, ఏఐసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘట న్ (ఆర్ జి పి ఆర్ ఎస్) ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చే రవే యడం, సర్పంచులు, ఉప సర్పంచుల బాధ్యతలు, హ క్కులు, పంచాయతీ రాజ్ వ్యవస్థ పనితీరుపై ఈ శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. గ్రామాల అభి వృద్ధిలో ప్రజల భాగస్వా మ్యాన్ని పెంచుతూ, ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా ప్రజాప్రతినిధులు పని చేయాలని సూచించారు.

**గ్రామస్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యం**

ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ మాట్లాడుతూ, సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు, ఉప సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతి నిధులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన పాలన అందించేలా ప్రజాప్రతినిధులకు అవసర మైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధా న ఉద్దేశమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచులు, ఉప సర్పంచులు కృషి చేయాలని సూచించారు. గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. తదనంతరం టీపీసీసీ అధికార ప్రతినిధి ఏబీ శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు




వాస్త వాలతో గమనించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ వంటి హామీలను అమలు చేసిన ట్లు తెలిపారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పై ఏర్పడిన అప్పుల భారాన్ని ఎదుర్కొంటూనే, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాంగ్రె స్ ప్రభుత్వం కృషి చేస్తోంద ని ఏబీ శ్రీనివాస్ తెలిపారు. 22ఎ భూములకు సంబం ధించిన అంశాలపై ప్రభు త్వం సమగ్రంగా పరిశీలన జరుపుతోందని, రంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో గతంలో చోటుచేసుకున్న భూ వ్యవ హారాలపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వివరాలు వెల్లడించారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆశ యాలకు అనుగుణంగా తెలంగాణలో సమగ్రకుల గణన చేపట్టడం ద్వారా సా మాజిక న్యాయం దిశగా ప్రభుత్వం కీలకమైన అడుగు వేసిందని ఏబీ శ్రీనివాస్ పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ అత్యంత కీలకమైనదని, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా సర్పంచులు, ఉప సర్పంచులు తమ బాధ్యతలు,



హ క్కులు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధి ప్ర ణాళికలపై మరింత అవగాహన పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు మాజీ జిసిసి చైర్మన్ కోట్నా తిరుపతి, మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్, బోథ్ నియోజకవర్గం సర్ కోఆర్డి నేటర్ రమేష్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, డీసీసీ మాజీ అధ్య క్షుడు సాజిద్ ఖాన్ , మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి , మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, అడ్డి భోజ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ డిపా ర్ట్మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ దుర్గం శేఖర్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ పరమేశ్వర్ , మాజీ టిటిడి బోర్డు సభ్యులు బెజ్జంకి అనిల్, డిసిసి ప్రధాన కార్యదర్శి గౌలీ సంజయ్, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు షాహిద్ అలీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు అంబకంటి అశోక్, జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగ అధ్యక్షురాలు అన్నపూర్ణ, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, స్థానిక సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ మేకల జితేంద ర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్య క్షులు జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు కాంగ్రెస్ పార్టీ స ర్పంచులు, మండల అధ్య క్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఆర్ జి పి ఆర్ ఎస్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి నిర్లక్ష్యం.. వృద్ధుడికి కలెక్టర్ భరోసా!

**పోషణ, బాగోగులు పట్టించుకోవడం లేదంటూ కలెక్టరేట్‌కు వచ్చిన మల్లయ్య**

**వృద్ధుడి గోడు విన్న కలెక్టర్ కె.హరిత**

**వెంటనే అధికారులతో మాట్లాడి చర్యలకు ఆదేశం**

**ఆసిఫాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** మానవత్వాన్ని మరిచిపోతున్న పేగు బందాలు.. పట్టెడు అన్న, పడుకునేందుకు చోటు తప్ప ఆ వృద్ధాప్యంలో ఉన్న తండ్రి కొడుకు నుండి కోరుకునేది అంతకంటే ఇంకేమి ఉండదు. కొమురంభీం జిల్లాలో జరిగిన ఘటన ఇది. కుమారుడి నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ వృద్ధుడికి జిల్లా కలెక్టర్ కె.హరిత అండగా నిలిచారు. తన పోషణ, బాగోగులు కుమారుడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కాగజ్‌నగర్ మండలం బోడేపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. వృద్ధుడి పరిస్థితిని గమనించిన కలెక్టర్ కె.హరిత స్వయంగా ఆయన వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. తన కుమారుడు పట్టించుకోవడం లేదని, పోషణ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని మల్లయ్య కలెక్టర్ ఎదుట తన గోడును వెళ్లబోసుకున్నారు. వృద్ధుడి సమస్యను సావధానంగా విన్న కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. మల్లయ్యకు అండగా ఉండి, సమస్య పరిష్కారానికి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వృద్ధుడి



ఫిర్యాదుపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కష్టాల్లో ఉన్న వృద్ధుడు నేరుగా కలెక్టరేట్‌ను ఆశ్రయించగా.. కలెక్టర్ స్వయంగా స్పందించి భరోసా కల్పించడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది.

## మహిళా సంఘాల రుణ వితరణలో ఉత్తమ ప్రతిభ




మామడ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్న మామడ సెర్ప్ ఏపీఎం సునంద, సీసీ రాములు మామడ మహిళా సంఘాలకు రుణాల వితరణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు మామడ మండల సెర్ప్ ఏపీఎం సునంద మేడం, మామడ హెడ్ క్వార్టర్స్ సి సి రాములు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకున్నారు.మహిళా సంఘాలకు రుణాలు అందించడంలో సమర్థవంతంగా పనిచేస్తూ, అర్హులైన సభ్యులకు బ్యాంకు రుణాలు అందేలా సమన్వయంతో కృషి చేసినందుకు ఈ అవార్డును ప్రదానం చేశారు. డి ఆర్ డి ఓ టీజీబీ రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం పట్ల ఏపీఎం సునంద, సీసీ రాములు ఆనందం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు రుణాలు ఎంతగానో దోహదపడుతున్న నేపథ్యంలో, భవిష్యత్తులోనూ మహిళా సంఘాలకు అవసరమైన సహకారం అందిస్తూ మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా సునంద, రాములును సహచరులు, మహిళా సంఘాల సభ్యులు అభినందించారు.

## గత పాలనలో జరిగిన అక్రమాలపై నిజాలు ప్రజల ముందుకు తెస్తాం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): తెలంగాణ లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూ వ్యవహారాలు, ప్రజాధనం దుర్వినియోగం, అధికార దుర్వినియోగానికి సంబంధించిన అంశాలపై వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడమే తమ లక్ష్యమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.మల్లు రవి ఆదేశాల మేరకు ఎంపీలు, ఎమ్మెల్సీలతో కలిసి ఈ కార్యక్రమానికి బయలుదేరినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు, ముఖ్యంగా యువత నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఎన్నో త్యాగాలు చేశారని, వారి ఆశయాలకు అనుగుణంగా పాలన సాగాల్సిన అవసరం ఉందన్నారు.గత పదేళ్ల పాలనలో భూ వ్యవహారాలు, ప్రభుత్వ వనరుల వినియోగం, ఉద్యోగాల కల్పన వంటి అంశాలపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని వంశీకృష్ణ పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కల్పన విషయంలో గత ప్రభుత్వ పనితీరుపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల సొమ్ము, భూములు, ప్రభుత్వ వనరులకు సంబంధించిన ఆరోపణలపై నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని, తెలంగాణ ప్రజలకు పూర్తి వాస్తవాలను తెలియజేస్తామని ఎంపీ అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.జై హింద్.. జై తెలంగాణ అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ,( ప్రజాజ్యోతి ).పర్యావరణ పరిరక్షణలో వెదురు ఉత్పత్తులకు ఎంతో ప్రాధాన్యం ఉందని జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్ అన్నారు.వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో రాథోడ్ రమేష్, మేదరి సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నార్.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో వెదురు మొక్కలు, వెదురు ఉత్పత్తులకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు వెదురు ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ఉపాధి కల్పన, సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు వెదురు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ వృత్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. వెదురుతో వివిధ రకాల ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసి, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించడం ద్వారా మరింత ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, సత్యనారాయణ, జిల్లా మేదర సంఘం ప్రధాన కార్యదర్శి ఊరె



దశరథ్, ప్రతినిధులు దూడ ప్రమోద్, ఎనుగందుల రాజేందర్, మదిరె కృష్ణ మోహన్, ఎనుగందుల రాజన్న, కనికరం శేఖర్, జొరిగల రాజలింగం, మదిరె మురళి, కనికరం రవి, మదిరె సత్యనారాయణ, కనికరం రాజేందర్, మాద విజయ్, పిల్లి సాయికుమార్, మదిరె వసంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

### బాసరలో పుష్కరాల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ,( ప్రజాజ్యోతి ).గోదావరి పుష్కరాల పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బాసర ఈవో కార్యాలయంలో గోదావరి పుష్కరాల పనులపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసరలో పుష్కరాలకు వచ్చే భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు, వీఐపీ, వీవీఐపీ భక్తులకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, సంఖ్య లెక్కింపు అంశాల్లో కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు. చేపట్టే పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని స్పష్టం చేశారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. భక్తుల రద్దీ మేరకు తగిన రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి వసతి కల్పించాలని చెప్పారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం పుష్కరాల



కొరకు బాసరలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, అనిల్, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19, నవంబర్ 21, డిసెంబర్ 19, ఫిబ్రవరి 20, మార్చి 20 తేదీల్లో నో బ్యాగ్ డే కార్యక్రమాలు

**నో బ్యాగ్ డే.. విద్యార్థులకు బరువు లేని విద్య ఎప్పుడు?**

**ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోనూ అమలు చేయాలి**

**విద్యార్థుల ఆరోగ్యం, ఆనందానికి ప్రాధాన్యం ఇవ్వాలి**

**మంచిర్యాల,18, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులపై చదువుల భారం రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చిన్నారులు తమ శారీరక సామర్థ్యానికి మించిన బరువుతో స్కూల్ బ్యాగులు మోస్తూ పాఠశాలలకు వెళ్తున్నారు. పుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, లంచ్ బాక్సులు, నీటి సీసాలు.. ఇలా బ్యాగు బరువు పెరుగుతూనే ఉంది. విద్యార్థుల భుజాలపై పడుతున్న ఈ భారాన్ని తగ్గించేందుకు "నో బ్యాగ్ డే" విధానం ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.విద్యార్థులపై పుస్తకాల భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వ పాఠశాలల్లో నెలలో ఒక శనివారం నో బ్యాగ్ డే నిర్వహించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతి నెల మూడో శనివారం పుస్తకాల బ్యాగులు లేకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరై వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటోంది. ఈ విద్యా సంవత్సరంలో సెప్టెంబర్ 19, నవంబర్ 21, డిసెంబర్ 19, ఫిబ్రవరి 20, మార్చి 20 తేదీల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించింది. విద్యార్థులు పుస్తకాలు మోసుకురాకుండా ఆటలు, పాటలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన ప్రదర్శనలు వంటి వాటిలో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు.అయితే ఈ విధానం ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాకుండా అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోనూ అమలు కావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం విద్యారంగంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వేలాది మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలల్లో చదివిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లిస్తూ పాఠశాల యాజమాన్యాలపై నమ్మకం ఉంచుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు కూడా పాఠశాలలు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. విద్య అంటే కేవలం పుస్తకాలు, పరీక్షలు, మార్కులు మాత్రమే కాదు. పిల్లల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, సృజనాత్మకత, సామాజిక అవగాహన, నైతిక విలువలు కూడా విద్యలో అంతర్భాగాలే. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా నెలకు ఒక రోజు నో బ్యాగ్ డే నిర్వహిస్తే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ఆ రోజున పుస్తకాలు, నోట్‌బుక్స్ లేకుండా పాఠశాలకు వచ్చేలా చేసి క్రీడలు, యోగా, వ్యాయామం, చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, కథలు చెప్పడం, నాటికలు, వక్తృత్వ పోటీలు, విజ్ఞాన ప్రయోగాలు, ప్రశ్నోత్తర కార్యక్రమాలు నిర్వహించాలి.అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, పరిశుభ్రత, ఆరోగ్యం, సామాజిక బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు తరగతి గదిలో పుస్తకాల ద్వారా నేర్చుకునే విషయాలను అనుభవం ద్వారా అర్థం చేసుకునే అవకాశం కల్పిస్తాయి.చిన్న వయసులో పిల్లల శరీరం ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలో ఉంటుంది. అధిక బరువున్న బ్యాగులు మోసే అలవాటు వల్ల భుజాలు, మెడ, వెన్నుపూసపై అసౌకర్యం కలగవచ్చు. దీర్ఘకాలం తప్పు భంగిమలో బ్యాగులు మోస్తే శారీరక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. అందువల్ల విద్యార్థుల వయస్సు, బరువు, శారీరక సామర్థ్యానికి అనుగుణంగా స్కూల్ బ్యాగుల బరువు ఉండేలా పాఠశాలలు చర్యలు తీసుకోవాలి.ప్రతి రోజు అవసరమైన పుస్తకాలు మాత్రమే తీసుకురావడం, పాఠశాలలో పుస్తకాలు భద్రపరిచే సదుపాయాలు కల్పించడం, డిజిటల్ విద్యా వనరులను సముచితంగా ఉపయోగించడం వంటి చర్యలను కూడా పరిశీలించాలి. నేటి విద్యార్థులు చదువుతో పాటు హోంవర్క్, పరీక్షలు, ప్రాజెక్టులు, పోటీ పరీక్షల ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. చిన్నారులకు ఆటలు, విశ్రాంతి, సృజనాత్మకతకు సమయం కేటాయించడం కూడా అవసరం.నో బ్యాగ్ డే కేవలం పుస్తకాలు మోసుకురాని రోజు మాత్రమే కాకుండా విద్యార్థుల మానసిక ఉల్లాసానికి వేదిక కావాలి. ఆ రోజు మార్కుల ఒత్తిడి లేకుండా తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభించాలి.



అయితే నో బ్యాగ్ డే పేరుతో కూడా అదనపు వర్క్‌బుక్స్, ప్రాజెక్టులు, హోంవర్క్ భారం మోపకూడదు. విద్యార్థులకు నిజమైన విశ్రాంతి, ఆనందం లభించేలా కార్యక్రమాలు నిర్వహించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలుకు సంబంధించిన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపైనా విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలి. నో బ్యాగ్ డే అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి అన్ని పాఠశాలలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలి. పాఠశాలల తనిఖీల సమయంలో విద్యార్థుల బ్యాగుల బరువు, పుస్తకాల సంఖ్య, హోంవర్క్ భారం, ఆటల సమయం వంటి అంశాలను కూడా పరిశీలించాలి. నిబంధనలు ఉన్నచోట వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల బ్యాగులను ప్రతిరోజూ పరిశీలించి అవసరం లేని పుస్తకాలు మోసుకెళ్లకుండా చూడాలి. పాఠశాల యాజమాన్యాలతో చర్చించి విద్యార్థుల ఆరోగ్యానికి అనుకూలమైన విద్యా విధానాన్ని కోరాలి. పాఠశాలలు కూడా విద్యార్థుల శారీరక, మానసిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యా విధానాలను రూపొందించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న నో బ్యాగ్ డే విధానాన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోనూ తప్పనిసరిగా అమలు చేయాలి. విద్యార్థుల ఆరోగ్యం, ఆనందం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ విద్యాశాఖ, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

# కోట ( కే ) లో ఘనంగా గౌరీ మహాలక్ష్మి వ్రత పండుగ

**సోనాల, సెప్టెంబర్ 18 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలోని కోట ( కే ) లోమరాఠీ సాంప్రదాయ పద్ధతిలో వినాయక చవితి నుంచి మూడు రోజుల తర్వాత లక్ష్మి దేవతలను భాద్రపద శు క్లాంలో అనురాధా నక్షత్రంలో మొదటి రోజు గౌరీ ఆహ్వానం రెండవ రోజు జేష్టనక్షత్రం గౌరీ స్థాపన,మూడవ రోజు మూల నక్షత్రం గౌరీ విసర్జన

**1. గౌరీ ఆహ్వానం (మొదటి రోజు )**

**అలంకరణ ప్రతిష్ఠ:** భాద్రపద శుక్ల పక్షంలో అనూరాధ నక్షత్రం ఉన్న రోజున గౌరీదేవిని ఆహ్వానిస్తారు. ధాన్యపు రాశిపై లోహంతో చేసిన విగ్రహాలను కానీ, పసుపు బొమ్మలను కానీ ప్రతిష్ఠిస్తారు.

**ఆహ్వాన క్రమం:** ఇంటి ద్వారం వద్ద దేవికి అర్ఘ్యం, పాద్యం ఇచ్చి, మంగళవాయిద్యాలు మరియు హారతితో మహాలక్ష్మిని గుమ్మం లోపలికి ఆహ్వానిస్తారు. ఇంటి ప్రతి మూలలో దేవి పాదముద్రలను ముద్రించి పూజా స్థలానికి తీసుకెళ్తారు.

ముత్తైదువుల పూజ: దేవికి నవధాన్యాలు, ఆకులు, పువ్వులు సమర్పించి సాయంత్రం హారతి ఇస్తారు.

**2. మహాలక్ష్మి పూజ (రెండవ రోజు)**

**ప్రధాన పూజ:** జ్యేష్ఠ నక్షత్రం ఉన్న రోజున మహాలక్ష్మికి షోడశోపచార పూజ నిర్వహిస్తారు.

**మహానైవేద్యం:** ఈ రోజు దేవికి 16 రకాల పిండివంటలు లేదా విశేషమైన నైవేద్యాలను (ముఖ్యంగా పూరీలు, పాయసం, శనగలు) నివేదిస్తారు.

**దారం నూలు కట్టడం:** దేవికి 16 ముడులు వేసిన పసుపు దారాన్ని (తోరం) సమర్పించి, పూజ అనంతరం స్త్రీలు తమ కుడిచేతికి కట్టుకుంటారు.

**ముత్తైదువుల తాంబూలం:** పేరంటం ఏర్పాటు చేసి ముత్తైదువులకు పసుపు-కుంకుమ, గాజులు, పండ్లు, తాంబూలం అందిస్తారు.

**3. గౌరీ విసర్జనం (మూడవ రోజు)**

**ఉత్తర పూజ:** మూలా నక్షత్రం ఉన్న రోజున ఉదయాన్నే దేవికి పునఃపూజ మరియు నైవేద్యం సమర్పిస్తారు.

**వాయనం బియ్యం నింపడం:** దేవి ప్రయాణానికి (సాగనంపడానికి) గుర్తుగా దేవి ఒడిలో బియ్యం, పసుపు, కొబ్బరికాయ, తాంబూలం ఉంచుతారు (ఒడి బియ్యం).

**విసర్జనం:** పూజా స్థలం నుండి విగ్రహాలను కొద్దిగా జరిపి,



ధన్యవాదాలు తెలుపుకుంటూ మంగళహారతి ఇస్తారు. శాస్త్రోక్తంగా విసర్జనం (నిమజ్జనం) చేస్తారు.

# ప్రకృతి పూజతోనే సంస్కృతి పరిరక్షణ







జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)** వినాయక నవ రాత్రుల సందర్భంగా శుక్రవారం భోరాజ్ మండలం రాంపూర్ (టి) గ్రామంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకున్న ఆయన, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం మండపంలో 2,100 దీపోత్సవ వేడుకలను మొదటి జ్యోతి వెలిగించి ప్రారంభించి, గ్రామ ప్రజలతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాంపూర్ గ్రామంలో ఇంత ఘనంగా నిష్ఠతో గణేష్ ఉత్సవాలు జరగడం అభినందనీయమని కొనియాడారు. మట్టితో తయారు చేసిన విగ్ర హాలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం మన సంప్రదా యమని, ఇదే స్ఫూర్తిని జిల్లాలోని మిగతా గ్రామాలు సైతం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి యంత్రాంగంత రఫునపూర్తి సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, మంచి సంకల్పంతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబుసింగ్, సర్పంచ్ శ్రీనివాస్, గ్రామపెద్దలు, యువజన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పీవీటీజీ గ్రామాల్లో బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్ నమోదుపై ప్రత్యేక దృష్టి





పంచాయతీ భవన నిర్మాణాల పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)** ప్రత్యేక బలహీన తెగల (పీ వీటీజీ) గ్రామాల్లోని గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ సేవలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమా వేశ మందిరంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీవీటీజీ ఆవాసాల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేక పలువురికి ఆధార్ జారీలో సాంకేతిక స మస్యలు తలెత్తుతున్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఏయే గ్రామా ల్లోని ఆదివాసీలకు బర్త్ సర్టి ఫికెట్లు లేవో గుర్తించి, తక్షణ మే వాటిని జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సర్టిఫికెట్లు అందిన వెంటనే ఆయా గ్రామాల్లోనే ప్రత్యేకంగా ఆధార్ క్యాంపులు నిర్వహించి అర్హు లందరికీ ఆధార్ అందేలా చ ర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోస్టల్ శాఖ పరిధిలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 'బాల్ ఆధార్' ప్రక్రియను చేపట్టి, ఎలాంటి జాప్యం లేకుండా వీలైనంత త్వరగా పూర్తి చే యాలని పోస్టల్ బ్యాంక్, ఈ డీఎం సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ భవనాలని ర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ, జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 గ్రామాల్లో స్థల సమస్యల కారణంగా ప్రారంభం కాని పంచాయతీ భవనాల నిర్మాణాల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో తగిన భూమిని గుర్తించి పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఐటీడీఏ నిధులతో మంజూరై వివిధ దశల్లో నిలిచిపోయిన భవనాల నిర్మా ణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. అసం పూర్తిగా ఉన్న భవనాలను ఆయా సర్పంచ్‌లు, ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం అధికా రులతో మాట్లాడి పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గణేష్ నవ రాత్రులను పురస్కరించుకొని నిమజ్జనాల సందర్భంగా మండలాల్లోని చెరువుల వద్ద లైటింగ్, మౌలిక వసతులు, అవసరమైన ఇతర ఏర్పాట్లు చేపట్టి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగ కుండా శాంతియుతంగా పండుగ వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపు కోవాలన్నారు. ఈ సమావే శంలో డీపీవో రమేష్, డీ ఎల్ పీవో ఫణీందర్, ఈడీఎం రవి, పోస్టల్ బ్యాంక్ అధికారి రాజేష్ కుమార్, పలు మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవా పోస్టర్ ఆవిష్కరణ



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛతా హిసేవా – 2026 కి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్య క్రమంలో డిఆర్డీఓ రవీందర్, డిసిఎస్ఓ నందిని, డిఎం సుధారాణి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆర్థికాభివృద్ధి దిశగా పారిశ్రా మికవేత్తలు ముందుకుసాగాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి)** ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, అవకా శాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వ్యవస్థాపక అవగాహన, ప్ర త్యేక విక్రేత అభివృద్ధి' సద స్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు కీలక భాగస్వాములు కావాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఎం ఎస్ ఎం ఈలకు సామర్థ్యాభివృద్ధి, మార్కెటింగ్ అను సంధానం, ప్రభుత్వ కొను గోళ్లలో అవకాశాలు కల్పించడం, వ్యాపార రంగంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడమే సదస్సు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్ర మాలు ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలకు ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాపారాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకొని ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. స్థానిక యువతకు మరింత ప్రయోజనం చేకూరేలాత్వరలోనే ఉట్నూరులో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని సంబంధిత అధికారులు, ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునీత కుమారి, ఎఫ్ సి ఐ మేనేజర్లు ఎస్. ప్రదీప్, దాసరి కృష్ణ, ప్రతినిధులు రాజేష్ కుమార్ యాద వ్, రవి వర్మ, బి. సరిత,ఎం. అశోక్, ఎల్ డి ఎం ఉత్పల్ కుమార్ దామ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతోనే అభివృద్ధి సాధ్యం

**ఆసిఫాబాద్‌లో 'వర్క్‌షాప్ ఆన్ కోఆపరేషన్ అమాంగ్ కోఆపరేటివ్స్'**

**సహకార రంగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించిన అధికారులు**

**దళారుల ప్రమేయం లేకుండా ఉత్పత్తుల విక్రయంతో సభ్యులకు లాభాలు: అలీ బిన్ అహ్మెద్**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** సహకార సంఘాల బలోపేతంతో సభ్యుల ఆర్థిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని జిల్లా సహకార అధికారి కె.కరుణాకర్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 'వర్క్‌షాప్ ఆన్ కోఆపరేషన్ అమాంగ్ కోఆపరేటివ్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు.సహకార సంఘం అధ్యక్షుడు అలీ బిన్ అహ్మెద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి కె.కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సహకార సంఘాల ప్రాధాన్యత, వాటి ద్వారా సభ్యులకు కలిగే ప్రయోజనాలు, వివిధ రంగాల సహకార సంఘాల మధ్య సమన్వయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.సహకార సంఘాల ద్వారా సభ్యులు తమ ఉత్పత్తులను సమష్టిగా మార్కెట్ చేసుకునే అవకాశం ఉంటుందని, తద్వారా మధ్యవర్తులు, దళారులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని అలీ బిన్ అహ్మెద్ పేర్కొన్నారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపలను, పాడి రైతులు పాలను సంఘాల ద్వారా సమష్టిగా విక్రయించుకోవడం వల్ల మెరుగైన మార్కెట్ అవకాశాలు పొందడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని వివరించారు.కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ ఆర్.చెంది విశ్వేశ్వర్ రావు, డీసీసీబీ డీజీఎం జి.భీమెందర్, డీసీసీబీ డీజీఎం టీ.వెంకట స్వామి, ఫిషర్స్ అధ్యక్షుడు భానుప్రసాద్, కార్యదర్శి యాదగిరి, పశు సంవర్ధక శాఖ డాక్టర్ జి.శరణ్య, విజయ డెయిరీ కార్యదర్శి ఏ.శ్రీజ, హనీ కార్యదర్శి ఏ.రజిత, టీజీ క్యాబ్ నోడల్ అధికారి సీహెచ్. వెంకట్ రవీందర్‌తో పాటు మత్స్య, డెయిరీ, సహకార సంఘాల ఫీల్డ్ అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.సహకార రంగంలోని వివిధ విభాగాలు పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగితే సభ్యులకు మార్కెట్ అవకాశాలు, ఆదాయ వనరులు మరింత మెరుగుపడతాయని కార్యక్రమంలో వివరించారు.

## అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ,(ప్రజాజ్యోతి).** దిలావర్పూర్ మండల కేంద్రంలోని ఆదర్శ విద్యార్థి పాఠశాలలో వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొనగా, ప్రధాన వీధుల గుండా సాగిన వినాయక శోభాయాత్ర కన్నుల పండువగా నిలిచింది. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్లారు. శోభాయాత్రలో విద్యార్థుల కోలాటాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామస్తులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, చిన్నతనం నుంచే విద్యార్థులకు ఆధ్యాత్మిక భావనలు, సంప్రదాయాలను అలవర్చడం ద్వారా వారిలో ప్రశాంతత, విజ్ఞానం పెంపొందడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని వినాయక నిమజ్జన వేడుకలను విజయవంతం చేశారు.

## యువ టూరిజం క్లబ్‌లతో పర్యాటకంపై అవగాహన

**ప్రపంచ పర్యాటక దినోత్స వం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని యువ టూరిజం క్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వివిధ పోటీలు నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలోని గెజిటెడ్ నంబర్--1 పాఠశాలలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ని ర్వహించారు. విద్యార్థుల్లో పర్యాటక ప్రాధాన్యతతో పాటు జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి సంపదపై అవగాహన కల్పించడం, సృజనాత్మకతను వెలికితీయడం లక్ష్యంగా వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, నాటికలు, నృత్యం వంటి పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 21 పాఠశాల స్థాయి, 3 కళాశాల స్థాయి యువ టూరిజం క్లబ్‌కు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పటికే ఈ నెల 15, 16 తేదీల్లో మండల స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించగా, ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరయ్యారు.విద్యార్థిదశ నుంచే పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించడంలో యువ టూరిజం క్లబ్‌లు కీలకంగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల విశిష్టతను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి పరిరక్షణ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రవి, డీఐఈఓ జాదవ్ గణేష్, జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, సెక్టోరల్ అధికారి ఉష్కం తిరుపతి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువతను రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలనుకుంటున్నారు





**ఖబర్దార్ కేటీఆర్.. నీ ఆటలు సాగవు**

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**మంచిర్యాల, 18, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ఖబర్దార్ కేటీఆర్ మీ ఆటలు ఇంకా సాగవు అని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా హెచ్చరించారు.మంచిర్యాల జిల్లాలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం పర్యటించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంతెన జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఇందారం చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీరాంపూర్ చౌరస్తాలోని సింగరేణి కార్మికుడి విగ్రహానికి ఎంపీ వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీసీసీ కార్నర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. మంచిర్యాల ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన ఎంపీ.. అనంతరం రైల్వే స్టేషన్ ఎదుట ఉన్న కాకా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలు ఓడించినా అయ్యా కొడుకులకు బుద్ధి రాలేదని, ఇంకా యువతను రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. "ఖబర్దార్ కేటీఆర్.. నీ ఆటలు సాగవు" అని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. 1,500 మంది విద్యార్థుల బలిదానాలపై కేసీఆర్ అధికారంలోకి వచ్చారని విమర్శించారు.గ్లోబరినా సంస్థతో కుమ్మక్కై 25 మంది విద్యార్థుల మృతికి కేటీఆర్ కారణమయ్యారని ఎంపీ ఆరోపించారు. గత పదేళ్లలో నిరుద్యోగ యువతను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు రెండు ఎకరాల భూమి, ఇల్లు కూడా లేదని చెప్పిన కేటీఆర్‌కు పదేళ్ల తర్వాత వందల ఎకరాల భూములు, ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకుండా కేసీఆర్ కుటుంబ సభ్యులు ఒక్కొక్కరికి ఒక్కో ఫామ్‌హౌస్ నిర్మించుకున్నారని ఆరోపించారు.యువత, విద్యార్థులను అడ్డుపెట్టుకుని కేసీఆర్, కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. యువతపై కేసులు నమోదైతే తప్ప హీరోలు కాలేరన్నట్లుగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా టామ్‌కామ్ సంస్థ ద్వారా మంత్రి వివేక్ వెంకటస్వామి ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాముడి పేరు చెప్పి బీజేపీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.మంచిర్యాల నియోజకవర్గంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.1.50 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎంపీ తెలిపారు. కాకా స్ఫూర్తితో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి సర్పంచ్ దొనికేని లక్ష్మీ



ఖానాపూర్ సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి )జిల్లా, మండల స్థాయిలో అవార్డులు పొందిన మండలం మస్కాపూర్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొనికేని లక్ష్మీ దయానంద్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. విద్యార్థులకు కేవలం పాఠాలు మాత్రమే కాకుండా నైతిక విలువలను నేర్పిస్తూ, వాళ్ళ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువుల సేవలు వెలకట్ట లేనివని ఆమె ప్రశంసించారు. అనంతరం విధి నిర్వహణలో విశేష సేవలందిస్తున్న ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవితారాని, ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, సయ్యద్ ఫరాజ్, తొంటి శంకర్, రాపర్తి కిషన్ ప్రసాద్‌లకు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొనికేని లక్ష్మీ, ఉపసర్పంచ్ దొనికేని వెంకటేష్, గ్రామ పెద్దలు దొనికేని దయానంద్, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ప్రతిభకు వేదికగా మండల స్థాయి లెర్నింగ్ మేళా



నేరడిగొండ సెప్టెంబర్ 18 ( ప్రజాజ్యోతి ):మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి టీచర్ లెర్నింగ్ విద్యార్థులకు మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేళాలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలుగు, ఇంగ్లిష్, గణిత విభాగాల్లో నిర్వహించిన ప్రదర్శనల్లో ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధానాలను ప్రదర్శించారు.తెలుగు విభాగంలో ప్రాథమిక పాఠశాల మాతుర తండ పాఠశాల ఉపాధ్యాయురాలు మమత, ఇంగ్లిష్ విభాగంలో ప్రాథమిక పాఠశాల రాజులతండ ఉపాధ్యాయుడు నికిల్, గణిత విభాగంలో ఎంపీయూపీఎస్ తర్నం-కే పాఠశాల ఉపాధ్యాయురాలు సృష్టి ఎంపికయ్యారు. ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని నిర్వాహకులు తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి భూమారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, పరిశీలకులుగా సాహెబ్‌రావు, అరుణ్‌కుమార్, తనాజీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కటుకూరి గంగాధర్, ఉపాధ్యాయులు బిక్కులాల్, వెంకటరమణ, చంద్రశేఖర్, ఆనంద్ జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో వాటర్ ప్యూరిఫైయర్ ప్రారంభం



నేరడిగొండ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి): మండలంలోని కుంటాలకే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్‌ను గ్రామ సర్పంచ్ రాథోడ్ సావిత్రిబాయి ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.స్వచ్ఛమైన తాగునీరు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వంశీ, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘ సభ్యులకు అవార్డులు




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 18 ,( ప్రజాజ్యోతి ).ఈరోజు అనగా శుక్రవారం నాడు ఆర్ఎం ఆఫీస్ నిర్మల్ నందు తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు నిర్వహించిన స్వయం సహాయక సంఘ సభ్యులకు మహిళా మహోత్సవం మహా రుణమేళలో భాగంగా దిలావర్పూర్ మండలంలో 76 సంఘాలకు గాను 7 కోట్ల 55 లక్షల రుణాలు ఇచ్చినందుకు అడ్డిగభోసు బెస్ట్ ఏపీఎంగా, గడ్డం పోశెట్టి కుంట శ్రీనివాసులకు బెస్ట్ సీసీలుగా అవార్డు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డాక్టర్ కొత్తపల్లి విజయలక్ష్మి మరియు టీజీబిఆర్ఎం పురాణం నవీన్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఎల్ డి ఎం రామ్ గోపాల్ అడిషనల్ డిఆర్డిఓ చరణ్ దాస్ సీనియర్ మేనేజర్ టి.విలాస్ బ్యాంకు లింకేజ్ డిపిఎం బట్టు శోభారాణి , మహిళా ప్రగతి జిల్లా సమైక్య కార్యదర్శి మరియు చైతన్య మండల సమైక్య అధ్యక్షురాలు ముసుకు.సునీత , వివిధ మండలాల మండల సమైక్య అధ్యక్షులు, ఏపిఎంలు, సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, మహిళలు మరియు వివోఏలు పాల్గొనడం జరిగింది.

## నిమజ్జన నిమిత్తం మున్సిపల్ అత్యవసర సమావేశం



ఖానాపూర్ 18 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ అధ్యక్షతన జరిగింది అత్యవసర సమావేశంలో గణేష్ నిమర్జనం సంబంధించిన విధి దీపాలు పలు అంశాలు పై చర్చించారు సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్ కౌన్సిలర్ గుమ్ముల అశోక్ బొప్పరపు సత్యవతి బండిపెల్లి సింధుజ ప్రకాష్ తొడసం ఇంద్ర మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జన సమయం లో కేబుల్, వైఫై వైర్లతో ప్ర మాదాలు జరగకుండా ముం దస్తు చర్యలు చేపట్టాలి

**వైర్లను నిర్దేశిత గరిష్ఠ ఎత్తు లో ఏర్పాటు చేయాలి**

**నిమజ్జన సమయంలో ఆప రేటర్లు అందుబాటులో ఉం డాలి**

**శాంతియుతంగా, ప్రమాద రహితంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు నిర్వహించేందు కు సహకరించాలి**

**డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)గణేష్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనల కు తావులేకుండా నిర్వహిం చేందుకు పోలీస్ శాఖ చేప డుతున్న భద్రతా చర్యల్లో భాగంగా ఆదిలాబాద్ డీ ఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి కేబుల్, వైఫై ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపు మార్గా ల్లో కేబుల్, ఇంటర్నెట్, వైఫై తదితర వైర్లు అడ్డంకిగా మారకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన ఊరేగింపు సమయంలో భారీ గణేష్ విగ్ర హాలు, వాహనాలు, ఊరేగింపు బృందాలు వెళ్లే మార్గాల్లో వైర్లు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఆయా మార్గాల్లో ఉన్న వైర్లను ముందుగానే పరిశీలించి నిర్దేశిత గరిష్ఠ ఎత్తుల్లో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆపరేటర్లకు సూచించారు. రోడ్డు మీదకు వంగిన లేదా తక్కువ ఎత్తులో ఉన్న వైర్లను వెంటనే సరిచేయాలని తెలిపారు.ముఖ్యంగా గణేష్ ని మజ్జనం రోజున విగ్రహాల ఊరేగింపు సమయంలో కేబుల్, వైఫై ఆపరేటర్లు తమ సిబ్బందితో అందుబాటులో ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వైర్లను తొలగించడం లేదా పైకి ఎత్తడం వంటి చర్యలను వెంటనే చేపట్టే విధంగా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు.నిమజ్జన మార్గాల్లో విద్యుత్, కేబుల్, వైఫై తదితర వైర్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని డీఎస్పీ సూచించారు. గణేష్ నిమజ్జన ఉ త్సవాలు సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో జరి గేలా పోలీస్ శాఖకు కేబుల్, వైఫై ఆపరేటర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే భక్తులు, ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు ఈ కార్యక్ర మంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఏసియన్ యజమాని ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మరాఠా సమాజం అభ్యున్నతికి కృషి

## ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్

## మరాఠా సమాజం ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమైన సచిన్ సావంత్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి)** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆ ధ్వర్యంలో ఆర్ జి పి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో చిలుకూరి లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించిన సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ ఆదిలాబాద్ జిల్లా కు చెందిన మరాఠా సమా జం ప్రతినిధులు, ప్రముఖు లతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా మరాఠా సమాజం ప్రతినిధులు తమ సమాజానికి సం బంధించిన వివిధ సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సామాజిక అంశాలను సచిన్ సావంత్ దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను సావంత్ ఆసక్తిగా విని, వాటి పరిష్కారానికి సాధ్య మైనంత వరకు సహకారం అందిస్తానని తెలిపారు. మరాఠా సమాజం అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని, సమాజానికి అవసరమై న సమయంలో ఎల్లప్పుడూ అండగా నిలిచి సహాయ స హకారాలు అందిస్తానని సచిన్ సావంత్ హామీ ఇచ్చారు. సమాజంలోని యువతకు విద్య,ఉపాధి అవకాశాలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి అవసరమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎ ల్లప్పుడూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం పనిచేస్తుందని సచిన్ సావంత్ తెలిపారు. మరాఠా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత నాయకులు, ప్రజాప్రతి నిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ను సచిన్




సావంత్ స్మరించుకున్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప నాయకుడిగా, ప్రజల సంక్షేమం, పరిపాలనలో ఆదర్శంగా నిలిచార ని పేర్కొన్నారు. ఆయన అన్ని మతాలను గౌరవిస్తూ, ప్రజలందరినీ సమానంగా చూసే విధా నాన్ని అవలంబించారని కొనియాడారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం సామాజిక సామరస్యం ఎంతో ముఖ్యమని సచిన్ సావంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్, శ్రీరాముడికి సంబంధించి న పలు ఉదాహరణలను వివరిస్తూ, సమాజంలో మంచి విలువలను పెంపొందించు కోవాల్సిన అవసరాన్ని వివరించారు. మరాఠా సమాజం ప్రతినిధులు మాట్లాడుతూ, తమతో ప్రత్యేకంగా




సమావే శమై సమస్యలను తెలుసుకున్న సచిన్ సావంత్‌కి, ఈ సమావేశానికి అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాల ద్వారా సమాజ సమస్యలను ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ గౌలి, మాధవ్ రావు పటేల్ , మ నోహార్ రావు జాదవ్, విట్టల్ రావు పాటిల్, రాహుల్ షిండే, చవాన్ రవి, విజయ్‌కు మార్, లక్ష్మణ్, రమేష్, సంజయ్ షిండే, దిగంబర, తదితర మరాఠా సమాజం ప్రముఖులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పొలాల్లో అక్రమంగా గంజాయి సాగు

**ఇద్దరిపై కేసు నమోదు**

**రూ.38.50 లక్షల విలువ గల, 385 గంజాయి మొక్క లు స్వాధీనం**

**గంజాయి పండించినా, సేవించినా, వ్యాపారం చేసి నా, రవాణా చేసిన కఠిన చర్యలు**

**గంజాయి పండించిన రైతులకు ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు**

**గంజాయి పై సమాచారం అందించిన వారికి నగదు బహుమతి, రివార్డులు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని అందులో భాగంగానే ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొటంలొద్ది గ్రామ శివారులో వ్యవసాయ పొలాల్లో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి మొత్తం 385 గంజాయి మొక్కలను స్వాధీ నం చేసుకోవడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి యజేశారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పొట్టం లొద్ది గ్రామంలో రూ 38.50 లక్షల విలువ చే సే 385 గంజాయి మొక్కల ను స్వాధీనం చేసుకొని ఇద్ద రిపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ రూ రల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వివరాలను వెల్లడించారు. మొదటి ఘటనలో పొటం లొద్ది గ్రామానికి చెందిన మెస్రం గంగారాం పటేల్ వ్యవసాయ పొలంలో తనిఖీలు నిర్వహించగా 315 గంజాయి మొక్కలు గుర్తించారు. వ్యవసాయ విస్తరణ అధికారి పరిశీలించి అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించగా, వాటిని స్వాధీనం చేసు కున్నారు. ఈ మొక్కల విలువ సుమారు రూ.31.50 లక్షలు ఉంటుందని అన్నా రు. అదే సమయంలో మరో వ్యవసాయ పొలంలో మెస్రం నాగు గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించి తనిఖీ లు చేపట్టగా 70 గంజాయి మొక్కలు లభించాయి. వా టిని కూడా స్వాధీనం చేసు కున్నారు. వీటి విలువ సు మారు రూ.7 లక్షలు అంచ నా వేశారు. రెండు ఘటన ల్లోనూ నిందితులు సంఘ టనా స్థలంలో లభించకపోవడంతో పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిం దితులపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మెస్రం గంగారాం పటేల్ పొటంలొద్ది గ్రామం మెస్రం నాగు పొటంలొద్ది గ్రామం. ఈ దాడుల్లో ఆదిలాబాద్ రూరల్ సి ఐ రహీం పాషా, ఎస్ ఐ వి. విష్ణువర్ధ న్ ఆధ్వర్యంలో పోలీసు సి బ్బంది పాల్గొన్నారు. గంజా



యి వ్యాపారం చేసిన, రవాణా చేసిన, సేవించిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత గంజాయి అలవా టుతో వ్యసనానికి గురైన వారికి తల్లిదండ్రులు జిల్లా పోలీసు యంత్రాంగానికి తె లియజేసినట్లయితే వారిని డి అడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందని హామీ ఇ చ్చారు. గంజాయి జీవితా లను నాశనం చేస్తుంది అని మాదకద్రవ్యాలకు వ్యతిరే కంగా జిల్లా పోలీసులు చే స్తున్న పోరాటంలో ప్రతి ఒ క్కరూ పాల్గొంటూ గంజాయి కి సంబంధించిన సమాచా రాన్ని నేరుగా జిల్లా ఎస్పీచే నిర్వహించబడుతున్న 871 2659973 నెంబర్‌కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 250 ఎకరాలకు సంబంధించిన వ్యవసాయ భూ ములలో గంజాయి పండిం చిన వారికి ప్రభుత్వ పథ కాలు రాకుండా సిఫార్సు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గంజాయి పై సమాచారం అందించిన వారికి నగదు బహుమతిని అందించి అభినందించడం జరుగు తుందని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీ ఐ రహీం పాషా, సిసిఎస్ ఇ న్స్పెక్టర్ చంద్రశేఖర్, రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.